సంపుటి : 9
సంచిక : 360
మంగళవారం
22 సెప్టెంబర్ 2026
పేజీలు : 12
వెల : 2/-
E-PAPER

# విశ్వవాయిస్

10 YEARS CELEBRATING

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY.

SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT

CERCULATED AT : • WEST GODAVARI • VISAKHAPATNAM • SRIKAKULAM • VIJAYANAGARAM • VIJAYAWADA • HYDERABAD • BANGLORE • CHENNAI, • DELHI • MUMBAI • TIRUPATHI • ANANTAPUR • GUNTUR • KADAPA • KHAMMAM • KARIMNAGAR • KURNOOL • NELLORE • NIZAMABAD • ONGOLE

విశ్వవాయిస్
వార్తా ప్రపంచం ఇప్పుడు మీ చేతుల్లో!
ఈ-పేపర్ కోసం వెంటనే స్కాన్ చేయండి!
వెంటనే స్కాన్ చేయండి!
Contact For Ads:
7579339999

# ప్రజాస్వామ్యానికి 'ప్రభావం' గ్రహణం!

ప్రత్యేక కథనం

## నిలదీసే జర్నలిజానికి తగ్గుతున్న ప్రాధాన్యం.. ప్రచారానికే పెరుగుతున్న ఆదరణ?

### ప్రశ్నించే గొంతుకలకు దూరం.. ప్రచార కంటెంట్‌కు పెద్దపీట?

బస్సుల సామర్థ్యం చూస్తారా? వసతుల దుస్థితిని చూపుతారా?
ఫీజుల భారంపై నిలదీస్తారా?
విద్యార్థుల సమస్యలపై ప్రశ్నిస్తారా?




**అమరావతి, సెప్టెంబర్ 21, విశ్వం వాయిస్ న్యూస్ (ప్రత్యేక కథనం):** ప్రజాస్వామ్యంలో ప్రజలకు సమాచారం అందించడం మాత్రమే పాత్రికేయత కాదు. ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకురావడం, అధికార వ్యవస్థలను ప్రశ్నించడం, లోపాలను ఎత్తిచూపడం, ప్రజల తరఫున జవాబుదారీతనాన్ని కోరడం కూడా పాత్రికేయతలో కీలకమైన బాధ్యతలు. అయితే మారుతున్న సమాచార ప్రపంచంలో సామాజిక మాధ్యమాల ద్వారా ప్రభావం చూపుతున్న వ్యక్తులు, విషయ సృష్టికర్తల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో పాత్రికేయత, ప్రచారానికి మధ్య ఉన్న తేడా ఏమిటన్న ప్రశ్న ప్రాధాన్యం సంతరించుకుంటోంది. ప్రభుత్వాలు, ప్రజాప్రతినిధులు, విద్యాసంస్థలు, వ్యాపార సంస్థలు తమ సమాచారాన్ని ప్రజలకు చేరవేయడానికి సామాజిక మాధ్యమాలను విస్తృతంగా వినియోగిస్తున్నాయి. ఇది సమాచార ప్రసారానికి కొత్త మార్గాలను అందించినప్పటికీ.. ప్రచారం పేరుతో ప్రశ్నించే పాత్రికేయతను పక్కనపెట్టే పరిస్థితి ఏర్పడితే ప్రజాస్వామ్య జవాబుదారీతనానికి ముప్పు ఏర్పడే అవకాశం ఉందనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.

**ప్రశ్నించే పాత్రికేయతకు బదులు.. ఏకపక్ష ప్రచారమా?**

ఒక ప్రభుత్వ శాఖ, విద్యాసంస్థ లేదా సంస్థకు సంబంధించిన కార్యక్రమాన్ని ప్రజలకు తెలియజేయడం తప్పు కాదు. అయితే అందులో చెప్పిన విషయాలను పరిశీలించడం, ప్రజల అనుభవాలను తెలుసుకోవడం, లోపాలను ప్రశ్నించడం కూడా సమాచార ప్రసారంలో భాగం కావాలి. ఒక సంస్థ ఇచ్చిన సమాచారాన్ని యథాతథంగా ప్రజలకు చేరవేయడం ఒక విధమైన ప్రచారం కావచ్చు. అదే సమాచారాన్ని పరిశీలించి, సంబంధిత వర్గాల అభిప్రాయాలను తెలుసుకుని, వాస్తవ పరిస్థితులను ప్రజల ముందుంచడం పాత్రికేయతకు దగ్గరైన విధానం.

ప్రశ్నలు లేని ప్రచారం ప్రజలకు పూర్తి సమాచారాన్ని అందిస్తుందా?

ఇదే ఇప్పుడు చర్చించాల్సిన ప్రధాన అంశం.

విద్యాసంస్థల ప్రచారంలో అసలు పరీక్ష ఇదే!

ఒక విద్యాసంస్థను ప్రచారం చేసే సమయంలో భవనాలు, తరగతి గదులు, ప్రయోగశాలలు, విజయాలు, వివిధ సౌకర్యాలను చూపించడం మిగతా .. 2లో..

అక్టోబర్ 19న విజయవాడలో

# బిఎస్ఐ ప్లాటినం జూబ్లీ ఉత్సవాలు

• బిఎస్ఐ రాష్ట్ర కోశాధికారి పొలుమూరి శామ్యూల్
• పెనుమంత్ర మండలంలో బైబిల్ సొసైటీ ఆఫ్ ఇండియా అవగాహన సదస్సు



**పెనుమంత్ర, సెప్టెంబర్ 21, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆచంట నియోజకవర్గ పరిధిలోని పెనుమంత్ర మండలంలో బైబిల్ సొసైటీ ఆఫ్ ఇండియా పెనుమంత్ర శాఖ ఏర్పాటుపై మండలంలోని నెగ్గిపూడి గ్రామం చించినాడ కాలువ గట్టు వద్ద ఉన్న నూతన యేరూషలేము ప్రార్థన మందిరము నందు పాస్టర్ ప్రభాకర్ రెడ్డి నేతృత్వంలో సోమవారం ఉదయం క్రైస్తవ నాయకులు గుత్తుల సాల్మన్ దొర ఆధ్వర్యంలో అవగాహన సదస్సు జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిఎస్ఐ ఏపీ రాష్ట్ర కోశాధికారి పాస్టర్ పొలుమూరి శామ్యూల్,బిఎస్ఐ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యులు మామిడిశెట్టి కరుణాకర్,రాష్ట్ర చర్చ్ రిలేటెడ్ సభ్యులు జాన్సన్ పాల్గొన్నారు. పాస్టర్ పొలుమూరి శామ్యూల్ మాట్లాడుతూ బైబిల్ సొసైటీ ఆఫ్ ఇండియా విశిష్టతను వివరించారు. బిఎస్ఐ భారతదేశంలో బైబిల్‌లను అనువదించడానికి, ముద్రించడానికి మరియు పంపిణీ చేయడానికి ఏర్పాటు చేయబడిన ప్రముఖ క్రైస్తవ సంస్థ అన్నారు. ఇది 21వ తేదీ ఫిబ్రవరి 1811 సంవత్సరం నుండి భారత దేశంలో బెంగళూరు ప్రధాన కేంద్ర కార్యాలయంగా ఉందన్నారు. ఇది ఇండియా బైబిల్ సొసైటీ ట్రస్ట్ అసోసియేషన్ ప్రధానంగా యునైటెడ్ బైబిల్ సొసైటీస్‌కి అనుబంధంగా ఉందన్నారు. ప్రస్తుతం పరిశుద్ధ గ్రంథము 74 భారతీయ భాషలలో, నూతన నిబంధన 92 ప్రాంతీయ భాషలలో,

# కుప్పంలో రూ.45 కోట్లతో రిజర్వాయర్

• ప్రకృతి సేద్యమే శ్రీరామరక్ష • ప్రతి ఇంటినీ ఆర్థికంగా బలోపేతం చేస్తాం - కుప్పం అభివృద్ధికి కొత్తఊపు తెస్తాం
• కుప్పంలో రూ.327 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు సీఎం చంద్రబాబు భూమిపూజ, శంకుస్థాపనలు
• నీరు, పరిశ్రమలు, ఉపాధి, సౌర విద్యుత్, స్వర్ణ కుప్పం దిశగా సీఎం ప్రణాళిక




**కుప్పం, సెప్టెంబర్ 21, విశ్వం వాయిస్ న్యూస్ :** నారావారిపల్లె తనకు జన్మనిస్తే... కుప్పం రాజకీయ జీవితాన్ని ఇచ్చిందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. కుప్పాన్ని మోడల్ నియోజకవర్గంగా, స్వర్ణ కుప్పంగా తీర్చిదిద్దేందుకు సమగ్ర ప్రణాళికతో ముందుకెళ్తున్నామని తెలిపారు. గడచిన రెండేళ్లలో రెట్టింపు ఉత్సాహంతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, కుప్పం నుంచే ఏ పని చేయాలన్నా నాంది పలుకుతామని చెప్పారు. కుప్పంలో సోమవారం వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. రూ.327 కోట్ల విలువైన అభివృద్ధి కార్యక్రమాలకు సోమవారం భూమి పూజ, శంకుస్థాపనలు చేశారు. అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో మాట్లాడారు. హంద్రీనీవా కాలువ ద్వారా కుప్పానికి నీటిని తీసుకువచ్చి 133 చెరువులను నింపగలిగామని

పిఠాపురం నియోజకవర్గంలో

# డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పర్యటన

• మైసమ్మ అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన పవన్ కల్యాణ్ • ఫకృద్దీన్ పాలెంలో సుందరీకరించిన చెరువు ప్రారంభం
• పిఠాపురంలో రూ. 6 కోట్లతో 11 చెరువుల ఆధునీకరణ
• గ్రామాల్లో చెరువులను ఆహ్లాద, ఆరోగ్య కేంద్రాలుగా మార్చే ప్రణాళిక
• రాష్ట్రవ్యాప్తంగా రూ. 50 కోట్లతో 105 చెరువుల అభివృద్ధి

**పిఠాపురం, సెప్టెంబర్ 21, విశ్వం వాయిస్ న్యూస్ :** ఉప ముఖ్యమంత్రి, పిఠాపురం ఎమ్మెల్యే పవన్ కల్యాణ్ సోమవారం సొంత నియోజకవర్గంలో పర్యటించారు. ఫకృద్దీన్ పాలెం గ్రామంలోని మైసమ్మ చెరువు గట్టుపై వెలసిన మైసమ్మ అమ్మవారిని దర్శించుకుని, పట్టువస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం, గ్రామీణ చెరువులకు సరికొత్త రూపునిచ్చే బృహత్తర కార్యక్రమంలో



భాగంగా రూ. 73 లక్షల వ్యయంతో సుందరీకరించిన మైసమ్మ చెరువును ప్రజలకు అంకితం చేశారు. గ్రామాల్లోని చెరువులను

లిక్కర్ స్కామ్‌ను పక్కదారి పట్టించేందుకే

# వైకాపా రాద్ధాంతం : హోం మంత్రి అనిత



**అమరావతి, సెప్టెంబర్ 21, విశ్వం వాయిస్ న్యూస్ :** టీచర్లపై దాడులకు దిగడం హేయమైన చర్య అని హోం మంత్రి అనిత అన్నారు. స్పోర్ట్స్ కోటా టీచర్ల అంశంపై గొడ్డలి పార్టీ నేతలకు సమాధానం ఇచ్చేందుకు శాప్ ఎండీ సిద్ధమయ్యారని.. కానీ వారు ఎండీ కార్యాలయంలోకి వెళ్లేందుకు ధైర్యం చేయలేకపోయారన్నారు. పోలీసులు తీసుకెళ్తామన్నా.. గేటు బయట అల్లర్లకు పాల్పడ్డారని ఆరోపించారు. లిక్కర్ స్కామ్‌ను పక్కదారి పట్టించేందుకే ఈ రాద్ధాంతమని విమర్శించారు. "ఎన్ని కష్టాలు పడితే టీచర్ ఉద్యోగం వస్తుందో జగన్‌కు తెలుసా? గొడ్డలి పార్టీ

# కారుమూరిని కస్టడీకి తీసుకున్న ఈడీ అధికారులు

చంచల్‌గూడ జైలు నుంచి ఈడీ కార్యాలయానికి తరలింపు



**హైదరాబాద్, సెప్టెంబర్ 21, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ మద్యం రవాణా టెండర్లలో చోటుచేసుకున్న భారీ అక్రమాల కేసు విచారణలో భాగంగా వైసీపీ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావును ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు తమ కస్టడీలోకి తీసుకున్నారు. హైదరాబాద్‌లోని చంచల్‌గూడ కేంద్ర జైలు నుంచి బషీర్‌బాగ్‌లోని ఈడీ ప్రాంతీయ కార్యాలయానికి ఆయనను తరలించారు. నాంపల్లి ప్రత్యేక పీఎంఎల్‌ఏ కోర్టు అనుమతితో రెండు రోజుల పాటు ఆయనను విచారించనున్నారు. ఈ కేసుకు సంబంధించి ప్రభుత్వ ఖజానాకు సుమారు

# టీచర్లపై దాడి నిందితులను వదిలిపెట్టం

స్పోర్ట్స్ కోటా టీచర్లపై దాడికి దిగారంటూ లోకేశ్ ఆగ్రహం
ప్రభుత్వ పాఠశాలలు, టీచర్ల జోలికి రావొద్దని హితవు



**ఉండవల్లి, సెప్టెంబర్ 21, విశ్వం వాయిస్ న్యూస్ :** విజయవాడలో స్పోర్ట్స్ కోటా డీఎస్సీ-2025 టీచర్లపై దాడికి వైసీపీ మూకలు దాడికి దిగాయంటూ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. వైసీపీపై తీవ్ర ఆరోపణలు చేస్తూ 'ఎక్స్'లో పోస్టు చేశారు. క్రీడాకారులుగా దేశానికి పేరు తీసుకొచ్చిన వారికి అన్యాయం చేయడం సరికాదని

వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి పనులపై

# సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష



**హైదరాబాద్, సెప్టెంబర్ 21, విశ్వం వాయిస్ న్యూస్ :** వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనులపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. పనులు వేగంగా ఎందుకు జరగడం లేదని ఆరా తీశారు. నిధులు ఇస్తున్నా.. పనుల్లో జాప్యం చోటుచేసుకోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. "వచ్చే 30 రోజుల్లో 24 గంటలపాటు పనులు జరగాలి. వర్క్ షెడ్యూల్ తయారు చేసుకుని ముందుకెళ్లాలి. సీఎంవో అధికారులు తరచూ క్షేత్రస్థాయిలో సమీక్ష చేయాలి. ప్రత్యేక అధికారులను

బంగాళాఖాతంలో వాయుగుండం..

# కోస్తాంధ్రకు భారీ వర్ష సూచన



**విశాఖపట్నం, సెప్టెంబర్ 21, విశ్వం వాయిస్ న్యూస్ :** బంగాళాఖాతంలో వాయుగుండం వల్ల ఏపీకి భారీ వర్ష సూచన ఉందని వాతావరణ శాఖ తెలిపింది. కోస్తాంధ్రలో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఈ నెల 22వ తేదీకి సంబంధించి శ్రీకాకుళం, పార్వతీపురం, విజయనగరం, విశాఖపట్నం, అల్లూరి, అనకాపల్లి, కాకినాడ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. 23న కోనసీమ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, యానాంలకు

(మొదటిపేజీ తరువాయి)

# ప్రజాస్వామ్యానికి 'ప్రభావం' గ్రహణం!

సులభమే. కానీ ప్రజా ప్రయోజన పాత్రికేయత అడిగే ప్రశ్నలు అంతకంటే లోతైనవి.
విద్యార్థులను తరలించే బస్సులకు అవసరమైన సామర్థ్య ధ్రువపత్రాలు ఉన్నాయా?
బస్సుల్లో విద్యార్థుల భద్రతకు అవసరమైన ఏర్పాట్లు ఉన్నాయా?
మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉన్నాయా?
విద్యార్థులకు తాగునీటి సౌకర్యం ఎలా ఉంది?
వసూలు చేస్తున్న రుసుములపై తల్లిదండ్రుల అభ్యంతరాలు ఉన్నాయా?
విద్యార్థుల నుంచి అదనపు రుసుములు వసూలు చేస్తున్నారా?
బోధించే ఉపాధ్యాయులకు తగిన అర్హతలు ఉన్నాయా?
విద్యార్థుల భద్రతకు సంబంధించిన నిబంధనలు సక్రమంగా అమలవుతున్నాయా?
ప్రచారం ఒక సంస్థలోని మంచిని చూపిస్తుంది..
పాత్రికేయత మాత్రం మంచితో పాటు లోపాలను కూడా వెలుగులోకి తెస్తుంది.
ఈ తేడా ప్రజలకు స్పష్టంగా అర్థమయ్యేలా ఉండటం అత్యంత అవసరం.

**ఆదరణ కోసం పరుగులు.. ప్రజా సమస్యలకు దూరమా?**

సామాజిక మాధ్యమాల్లో ఎక్కువ మంది వీక్షించడం, ఎక్కువ మంది అనుసరించడం, ఎక్కువగా పంచుకోవడం వంటి అంశాలు ప్రాధాన్యం పొందుతున్నాయి. ఫలితంగా ప్రజా సమస్యల కంటే వినోదం, ఆకర్షణీయమైన ప్రచారం, సంస్థల విజయగాథలకు ఎక్కువ ఆదరణ లభించే పరిస్థితులు కనిపిస్తున్నాయి. అయితే ఎక్కువ మంది చూసిన విషయం తప్పనిసరిగా ప్రజా ప్రయోజనానికి సంబంధించిన విషయమేనా?
ఒక గ్రామంలో తాగునీటి సమస్య ఉండవచ్చు.
మరో ప్రాంతంలో రహదారులు అధ్వానంగా ఉండవచ్చు.
ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సిబ్బంది కొరత ఉండవచ్చు.
విద్యార్థులు మౌలిక వసతుల కోసం ఇబ్బందులు పడవచ్చు.
ఇలాంటి సమస్యలకు ప్రచార ప్రపంచంలో ఎంత స్థానం లభిస్తోంది అన్నది కూడా పరిశీలించాల్సిన అవసరం ఉంది.

**ప్రచారం అయితే ప్రచారంగానే.. వార్త అయితే వార్తగానే!**

సామాజి మాధ్యమాల ద్వారా ప్రజలకు చేరుతున్న సమాచారంలో వార్త ఏది? ప్రచారం ఏది? వ్యక్తిగత అభిప్రాయం ఏది? అనే విషయం ప్రజలకు స్పష్టంగా తెలియాలి. ఒక సంస్థ నుంచి పారితోషికం తీసుకుని ప్రచారం చేస్తున్నట్లయితే ఆ విషయాన్ని స్పష్టంగా తెలియజేయడం పారదర్శకతకు అవసరం. అదే విధంగా అధికారిక సమాచారం అందుకున్నప్పుడు దాని వాస్తవాలను పరిశీలించి ప్రజలకు అందించడం కూడా సమాచార బాధ్యతలో భాగమే. ప్రచారం, వార్త రెండూ ఒకటేనన్న భావన ఏర్పడితే ప్రజలు సమాచారాన్ని విశ్లేషించే అవకాశం కోల్పోయే ప్రమాదం ఉంది.

**జవాబుదారీతనం ఎవరిది?**

పాత్రికేయుడు ప్రజల ముందు జవాబుదారీగా ఉండాలి. తప్పుడు సమాచారం ప్రచురించినప్పుడు దాని ప్రభావాన్ని ఎదుర్కోవాల్సి ఉంటుంది. అదే సమయంలో సామాజిక మాధ్యమాల ద్వారా సమాచారాన్ని అందించే ప్రతి వ్యక్తి కూడా తనకు లభించిన సమాచారాన్ని బాధ్యతగా వినియోగించాల్సిన అవసరం ఉంది. అధికారులు, ప్రభుత్వ సంస్థలు, విద్యాసంస్థలు, ప్రకటనదారులు, పాత్రికేయులు, సామాజిక మాధ్యమాల ద్వారా సమాచారాన్ని అందించే వ్యక్తులు, చివరకు సమాచారాన్ని స్వీకరించే ప్రజలు అందరూ ఇందులో భాగస్వాములే.
ప్రచారం కోసం ప్రశ్నలను పక్కనపెడితే..
ప్రజల సమస్యలకు ఎవరు గొంతుక అవుతారు?

**ప్రశ్నించే గొంతుకలు బలపడాల్సిందే!**

ప్రజాస్వామ్యానికి ప్రశ్నించే గొంతుకలు అవసరం. అధికారాన్ని ప్రశ్నించడం అంటే వ్యతిరేకించడం కాదు. ప్రజల తరఫున వాస్తవాలను తెలుసుకోవడం, వివరణ కోరడం, లోపాలను వెలుగులోకి తీసుకురావడం ప్రజాస్వామ్య వ్యవస్థలో సహజమైన ప్రక్రియ. అందుకే సామాజిక మాధ్యమాల ప్రభావం పెరుగుతున్న ఈ కాలంలో ప్రచారం పెరగడాన్ని తప్పుపట్టడం కంటే.. ప్రచారం, వార్త మధ్య స్పష్టమైన గీత ఉండేలా చూడడం ముఖ్యం. ప్రజలకు కావాల్సింది కేవలం అందమైన సమాచారం కాదు..
నిజమైన సమాచారం.
పూర్తి సమాచారం.
ప్రశ్నించే సమాచారం.

**చివరి ప్రశ్న..**

ప్రజల సమస్యలను ప్రశ్నించే పాత్రికేయతకు స్థానం ఎంత?
ప్రచారానికి ఇచ్చే ప్రాధాన్యంతో పాటు ప్రజా ప్రయోజనానికి ఎంత ప్రాధాన్యం?
ప్రజాస్వామ్యానికి బలం ప్రశ్నించే గొంతుకలే..
ఆ గొంతుకలను బలహీనపరచకుండా కాపాడాల్సిన బాధ్యత సమాజం మొత్తానిదే.

# బిఎస్ఐ ప్లాటినం జూబ్లీ ఉత్సవాలు

15 భారతీయ బ్రెయిలీ లిపి భాషలలో, స్క్రిప్చర్ పోర్షన్స్ 48 భాషలలో అనువదించబడినది.సామాన్యులకు కూడా అర్థమయ్యే రీతిలో చౌకైన ధరలో మరియు సులభంగా అందుబాటులో ఉండే విధంగా ఆధ్యాత్మికమైన దేవుని వాక్యాన్ని వివిధ భారతీయ భాషలో అందించడం, అలాగే క్రొత్త నిబంధన పుస్తకాలు బ్రెయిలీ బైబిల్ లో చిన్నపిల్లల కోసం ప్రత్యేక భాగాలను ప్రచురిస్తుందన్నారు. తెలుగు బైబిల్ సొసైటీ ఆఫ్ ఇండియా ఆక్సిలరీ ఏర్పడి 75 సంవత్సరాలు సందర్భంగా అక్టోబర్ 19వ తేదీ విజయవాడ కన్వెన్షన్ లో జరగనున్న ప్లాటినం జూబ్లీ ఉత్సవాలకు రాష్ట్రవ్యాప్తంగా పెద్ద సంఖ్యలో బిఎస్ఐ సభ్యులు హాజరు కావాలని కోరారు.బిఎస్ఐ అభివృద్ధికి క్రైస్తవులందరూ తోడ్పడాలని పాస్టర్ శామ్యూల్ పొలుమూరి పిలుపునిచ్చారు. పాస్టర్ సత్తి ప్రభాకర్ రెడ్డి, గుత్తుల సాల్మన్ దొర, ఎం.ప్రతాప్ కుమార్, ఎం.మురళి,శీలం జ్యోతిబాబు, జి.జె.విక్టర్, వై.డేవిడ్, పి.రాజేష్, ఎం.ఎలీషా, పి.మార్గరెట్ రోజీ, రాజ్ కుమార్, కే.డేవిడ్, టి.యేసురత్నం, సిహెచ్.స్టీఫెన్ పాస్టర్లు శ్యాం బాబు, పెసల చిరంజీవి, నక్కా క్రీస్తుదాసు, పి.ప్రేమకుమార్, పి.శామ్యూల్ రాజ్, పి.ఇమ్మానుయేల్ పాల్గొన్నారు.

# కుప్పంలో రూ.45 కోట్లతో రిజర్వాయర్

ముఖ్యమంత్రి తెలిపారు. కుప్పం నియోజకవర్గంలోని 550కుపైగా చిన్న నీటిపారుదల చెరువులను లిఫ్ట్ ఇరిగేషన్, పైప్‌లైన్లతో అనుసంధానం చేయనున్నట్లు చెప్పారు. యామిగానిపల్లి, మనపల్లి ప్రాంతాల్లో రిజర్వాయర్లు ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలిస్తున్నామని వెల్లడించారు. బీరువానిపల్లి వద్ద హంద్రీనీవా సుజల స్రవంతి కుప్పం బ్రాంచ్ కెనాల్ ద్వారా రూ.45 కోట్లతో రిజర్వాయర్ నిర్మించనున్నట్లు తెలిపారు. ఈ ఏడాది రిజర్వాయర్లలో నీటి నిల్వలు తక్కువగా ఉన్నందున అందుబాటులో ఉన్న నీటిని పొదుపుగా, సద్వినియోగం చేసుకోవాలని సీఎం సూచించారు. పశుదాణాకు ఇబ్బంది లేకుండా కూడా కార్యాచరణ చేపట్టామని తెలిపారు. ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయని సీఎం తెలిపారు. కృష్ణా, గోదావరి నదులకు ఆశించిన స్థాయిలో నీరు రాకపోవడంతో నీటి లభ్యతపై ఒత్తిడి ఏర్పడిందన్నారు. ఈ నేపథ్యంలో రైతులు అధికంగా రసాయన ఎరువులు వినియోగించకుండా ప్రకృతి సేద్యం, ప్రత్యామ్నాయ పంటలు, సూక్ష్మ సాగునీటి విధానాలపై దృష్టి పెట్టాలని సూచించారు. ప్రకృతి సేద్యమే శ్రీరామరక్ష అనే విధానంతో ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. సేంద్రీయ ఎరువుల వినియోగం, బయోచార్ వంటి విధానాలతో భూమిలో సారం, తేమ పెంచడంతో పాటు జీవవైవిధ్యాన్ని పరిరక్షించాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే 20 లక్షల మంది ప్రకృతి సేద్యం చేస్తున్నారని, ఈ సంఖ్యను మరింత పెంచాలని చెప్పారు. పీఎండీఎస్ విధానం ద్వారా ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించాలని, భూములను ఖాళీగా ఉంచకుండా సాగులోకి తీసుకురావాలని సూచించారు. తక్కువ నీటితో సాగయ్యే చిరుధాన్యాలతో పాటు పశుపోషణ, పౌల్ట్రీ, ఉద్యాన పంటలపై దృష్టి పెడితే రైతులు, మహిళలకు అదనపు ఆదాయం లభిస్తుందని తెలిపారు.

**ప్రతి ఇంటిపైనా సోలార్ రూఫ్‌టాప్**

కుప్పాన్ని నెట్‌జీరో నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి ప్రకటించారు. ఆస్పత్రులు, కళాశాలలు, పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు సహా అన్ని భవనాలు నెట్‌జీరో దిశగా ఉండాలని ఆకాంక్షించారు. ప్రతి ఇంటిపైనా సోలార్ రూఫ్‌టాప్ ఏర్పాటు చేసి.. ప్రతి ఇల్లూ విద్యుత్ ఉత్పత్తి కేంద్రంగా మారేలా చర్యలు చేపడతామని చెప్పారు. వ్యవసాయ ఫీడర్ల కోసం 15 మెగావాట్ల సామర్థ్యంతో ఏర్పాటు చేసిన పీఎం-కుసుమ్ సోలార్ ప్రాజెక్టులను ముఖ్యమంత్రి ప్రారంభించారు. కుప్పంలో 8,904 బంగారు కుటుంబాలను గుర్తించి పీ4 కార్యక్రమం ద్వారా ఆర్థికంగా బలోపేతం చేస్తున్నామని సీఎం తెలిపారు. కుప్పాన్ని పేదరికం లేని నియోజకవర్గంగా మార్చడమే లక్ష్యమన్నారు. టీవీఎస్, అదానీ, మెగా తదితర సంస్థలు 8,900కుపైగా కుటుంబాలను దత్తత తీసుకుని వాటి ఆర్థికాభివృద్ధికి తోడ్పడుతున్నాయని తెలిపారు. ప్రతి ఇంటి నుంచి ఒక పారిశ్రామికవేత్త, ఒక స్టార్టప్ వ్యవస్థాపకుడు తయారవ్వాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. కుప్పంలో ఇప్పటికే 32 పరిశ్రమలు ఏర్పాటయ్యాయని, వాటి ద్వారా స్థానిక యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని తెలిపారు. స్థానిక పరిశ్రమల్లో స్థానిక యువతకే ఉద్యోగాలు లభించేలా నైపుణ్య శిక్షణ అందిస్తున్నామని చెప్పారు. బిర్లా ఇన్‌స్టిట్యూట్‌తో పాటు మానస సరోవర్ గ్లోబల్ యూనివర్సిటీ ద్వారా కూడా నైపుణ్య శిక్షణ అందిస్తామని తెలిపారు.

**కుప్పం అభివృద్ధికి భారీ ప్రణాళిక**

రెండు నెలల క్రితం కుప్పంలో రూ.7,939 కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశామని సీఎం గుర్తుచేశారు. తాజాగా కుప్పం మున్సిపాలిటీ పరిధిలో రూ.38 కోట్ల విలువైన ప్రభుత్వ పనులకు శంకుస్థాపన చేశామని తెలిపారు. మరో రూ.289 కోట్ల విలువైన ప్రాజెక్టులకు కూడా భూమిపూజ నిర్వహించినట్లు చెప్పారు. కుప్పంలో ఎక్కడా చెత్త కనిపించకుండా పారిశుధ్యాన్ని మెరుగుపరచడమే లక్ష్యమని సీఎం తెలిపారు. 82 ప్రాసెసింగ్ కేంద్రాల ద్వారా చెత్త నుంచి కంపోస్టు తయారు చేస్తున్నామని చెప్పారు. రూ.3.30 కోట్లతో నిర్మించిన సమగ్ర ఘన వ్యర్థాల నిర్వహణ ప్లాంట్, మెటీరియల్ రికవరీ సెంటర్‌ను ప్రారంభించారు. రూ.10 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఆర్డీఓ, ఏఎస్పీ కార్యాలయాలకు శంకుస్థాపన చేశారు. పది ఎకరాల విస్తీర్ణంలో రూ.2.70 కోట్లతో చేపట్టనున్న మల్లనూరు జూనియర్ కళాశాల పనులకు భూమిపూజ చేశారు. కుప్పం మార్కెట్ యార్డులో రూ.2.50 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. కుప్పం మున్సిపాలిటీ పరిధిలో హైమాస్ట్ వీధి దీపాలు, పబ్లిక్ టాయిలెట్లు, అండర్‌గ్రౌండ్ యుటిలిటీ వ్యవస్థ, బీటీ, సీసీ రోడ్లు తదితర మౌలిక వసతులను అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. స్థానిక ఉత్పత్తుల విక్రయానికి ఆధునిక రైతు బజార్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. హెరిటేజ్ గ్రానైట్ స్టోన్ క్లస్టర్‌ను అభివృద్ధి చేయనున్నట్లు వెల్లడించారు.

**కుప్పం కనెక్టివిటీకి పెద్దపీట**

కుప్పం రైల్వే స్టేషన్‌లో దాదర్-పుదుచ్చేరి ఎక్స్‌ప్రెస్ రైలు నిలిచేలా కేంద్ర ప్రభుత్వం మాట్లాడి ఆ సౌకర్యాన్ని కల్పించామని సీఎం తెలిపారు. బెంగళూరు, చెన్నై, కేజీఎఫ్, కృష్ణగిరి ప్రాంతాలను అనుసంధానించేలా జాతీయ రహదారుల అభివృద్ధి జరుగుతోందన్నారు. కుప్పం-పొగురుపల్లి నుంచి బెంగళూరుకు ప్రత్యామ్నాయ రహదారి నిర్మిస్తున్నామని చెప్పారు. చిత్తూరు నుంచి కుప్పానికి బ్రాడ్‌గేజ్ రైలు మార్గం కల్పించాలని రైల్వే శాఖ మంత్రిని కోరినట్లు తెలిపారు. కుప్పంలో ఉత్పత్తయ్యే వస్తువులు కృష్ణపట్నం పోర్టుకు చేరేలా కనెక్టివిటీని మరింత పెంచుతున్నామని చెప్పారు. భవిష్యత్తులో కుప్పంలో విమానాశ్రయం ఏర్పాటు చేసే దిశగా కూడా చర్యలు చేపడతామని తెలిపారు. సంజీవని ప్రాజెక్టు ద్వారా పౌరుల ఆరోగ్య రికార్డులను డిజిటలైజ్ చేస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. కుప్పంలో ఇప్పటికే వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి డిజిటల్ హెల్త్ రికార్డులు నమోదు చేసి చికిత్సలు అందిస్తున్నామని చెప్పారు. 13 పీహెచ్‌సీలు, ఏరియా ఆస్పత్రుల ద్వారా 1.29 లక్షల మందికి వైద్య సేవలు అందుతున్నాయని తెలిపారు. ఈ ఏడాది చివరి నాటికి రాష్ట్రంలోని ఐదు కోట్ల మంది ఆరోగ్యాన్ని పరిరక్షించేలా చర్యలు చేపడుతున్నామని చెప్పారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ఇల్లు ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని సీఎం తెలిపారు. పేదలకు పట్టాభిషేకం కార్యక్రమం ద్వారా ఇల్లు, ఇంటి స్థలం అందించేలా చర్యలు చేపడుతున్నామని చెప్పారు. కంగుందిలో దశాబ్దాలుగా పరిష్కారం కాని భూ సమస్యను పరిష్కరించి 320 మందికి పట్టాలు అందించామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఇదే తరహాలో మీ భూమి--మీ హక్కు కార్యక్రమం ద్వారా రాజముద్రతో కూడిన పట్టాలు జారీ చేస్తున్నామని చెప్పారు.

**ప్రజలతో ముఖాముఖి... అభివృద్ధిపై అభిప్రాయాలు**

కుప్పం పర్యటనలో ముఖ్యమంత్రి రైతులు, గృహిణులు, ఉద్యోగులు, యువత, వివిధ పథకాల లబ్ధిదారులతో ముఖాముఖి నిర్వహించారు. హంద్రీనీవా కాలువ ద్వారా అందుతున్న నీటితో కలుగుతున్న ప్రయోజనాలను రైతులను అడిగి తెలుసుకున్నారు. పీ4 కార్యక్రమం ద్వారా లభించిన ప్రయోజనాలపై లక్ష్మి అనే మహిళతో మాట్లాడారు. ఇటుకల బట్టీ ఏర్పాటు చేసుకునేందుకు సహకరించి తనను మహిళా పారిశ్రామికవేత్తగా తీర్చిదిద్దినందుకు సీఎంకు, టీవీఎస్ సంస్థకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. కుప్పంలోని ఓ పరిశ్రమలో ఉద్యోగం పొందిన సురేఖ అనే యువతిని ముఖ్యమంత్రి అభినందించారు. కుప్పం మెడికల్ కాలేజీ తన తండ్రి ప్రాణాలను కాపాడిందని యువ పారిశ్రామికవేత్త సుబ్రహ్మణ్యం తెలిపారు. కుప్పం అభివృద్ధిలో ప్రతి రోడ్డు, ప్రతి నీటి చుక్కలోనూ ముఖ్యమంత్రి కనిపిస్తున్నారని ఓ యువకుడు పేర్కొన్నారు. కుప్పంలో ఉత్పత్తయ్యే ఆర్గానిక్ ఉత్పత్తులను రాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాల్లోనూ విక్రయిస్తున్నట్లు మరో యువకుడు వివరించారు. హంద్రీనీవా సుజల స్రవంతి కుప్పం బ్రాంచ్ కెనాల్‌లో నీటి ప్రవాహాన్ని లైవ్ వీడియో ద్వారా సభకు చూపించారు. కుప్పం అభివృద్ధిపై కడా నిర్వహించిన వీడియో కాంటెస్టులో విజేతలైన సుబ్రహ్మణ్యం, విక్కీలను సీఎం సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు, కుప్పం స్థానిక అధికారులు పాల్గొన్నారు.

# డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పర్యటన

కేవలం నీటి వనరులుగా కాకుండా, ప్రజలందరికీ ఆహ్లాదాన్ని, ఆరోగ్యాన్ని పంచే సామాజిక కేంద్రాలుగా తీర్చిదిద్దాలన్నది ప్రభుత్వ లక్ష్యమని ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ తెలిపారు. ఫకృద్దీన్ పాలెంలోని మైసమ్మ చెరువును రాష్ట్రానికే ఒక మోడల్‌గా అభివృద్ధి చేసినట్లు వివరించారు. చెరువు చుట్టూ ఏర్పాటు చేసిన వాకింగ్ ట్రాక్, ఓపెన్ ఎయిర్ జిమ్, పిల్లల పార్కును ఆయన ప్రారంభించారు. చెరువు గట్టుపై కలియదిరుగుతూ, అక్కడి వృక్షాల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. చెరువు మధ్యలో నూతనంగా నిర్మిస్తున్న నందీశ్వరుడి సహిత శివుని విగ్రహాన్ని పరిశీలించారు. ఈ ప్రాజెక్టులో భాగంగా చెరువు గట్టును బలోపేతం చేసి, పచ్చదనంతో నింపారు. ప్రజలు వ్యాయామం చేసుకునేలా ఓపెన్ జిమ్‌తో పాటు, జాతీయ భావాన్ని పెంపొందించేలా జెండా స్థూపాన్ని కూడా ఏర్పాటు చేశారు. చెరువు పక్కనే చిన్నారుల కోసం ప్రత్యేకంగా అభివృద్ధి చేసిన పార్కును పిల్లలతో కలిసి ప్రారంభించిన పవన్ కల్యాణ్, వారితో సరదాగా గడిపి చాక్లెట్లు పంచారు.

**రాష్ట్రవ్యాప్తంగా చెరువుల ఆధునికీకరణ**

ప్రధాన మంత్రి కృషి సించాయి యోజన నిధులతో రాష్ట్రవ్యాప్తంగా రూ. 50 కోట్లతో 105 చెరువుల సుందరీకరణ పనులు చేపట్టినట్లు పవన్ కల్యాణ్ వెల్లడించారు. ఒక్క పిఠాపురం నియోజకవర్గంలోనే రూ. 6 కోట్లతో 11 చెరువులను అభివృద్ధి చేస్తున్నామని, వీటికి సంబంధించిన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. కాకినాడ జిల్లా పరిధిలో అభివృద్ధి చేసిన 14 చెరువుల ఫొటో గ్యాలరీని తిలకించారు. ఈ నెలాఖరు నాటికి రాష్ట్రంలోని అన్ని చెరువుల పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. పర్యటనలో భాగంగా ఆయన గ్రామ సచివాలయాన్ని, చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాన్ని పరిశీలించారు. గ్రామస్తుల నుంచి వినతులు స్వీకరించి, వారి సమస్యలను ఆప్యాయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# వైకాపా రాద్ధాంతం : హోం మంత్రి అనిత

తరఫున వచ్చినవారిలో విద్యపై అవగాహన ఉన్నవారు ఒక్కరైనా ఉన్నారా? ఒక్కరైనా ఏదైనా పరీక్ష రాశారా? టీచర్లపై దాడులు చేసేవారికి ప్రజాస్వామ్యంలో చోటులేదు. శాప్ కార్యాలయంపైకి వచ్చిన వారి వీడియోలన్నీ పరిశీలించాం. వచ్చిన వారంతా రౌడీషీటర్లు, వివిధ కేసుల్లో నిందితులే. ఒక్కరిని కూడా వదిలిపెట్టకుండా అందరిపై కేసులు నమోదు చేస్తాం" అని మంత్రి అనిత తెలిపారు.

# కారుమూరిని కస్టడీకి తీసుకున్న ఈడీ అధికారులు

రూ. 195.33 కోట్ల మేర భారీ నష్టం వాటిల్లినట్లు ప్రాథమిక విచారణలో ఈడీ గుర్తించింది. నిబంధనలకు విరుద్ధంగా టెండర్ల సవరణలు చేయడం, డమ్మీ సబ్-కాంట్రాక్టర్లను పెట్టి భారీగా నిధుల మళ్లింపులు జరిపారన్న ఆరోపణలపై పీఎంఎల్‌ఏ చట్టం కింద కారుమూరితో పాటు ఆయన కుమారుడు సునీల్ కుమార్‌ను కూడా అధికారులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. న్యాయస్థానం విధించిన 14 రోజుల రిమాండ్‌లో భాగంగా చంచల్‌గూడ జైలులో ఉన్న కారుమూరిని కస్టడీకి కోరుతూ ఈడీ పిటిషన్ దాఖలు చేయగా కోర్టు అందుకు అనుమతించింది. రెండు రోజుల కస్టడీ విచారణలో అక్రమ నగదు లావాదేవీల అసలు నెట్‌వర్క్, నిధుల తుది చేరికపై మరిన్ని కీలక విషయాలు వెలుగులోకి తెచ్చేందుకు అధికారులు విచారణను తీవ్రతరం చేశారు.

# టీచర్లపై దాడి నిందితులను వదిలిపెట్టం

అన్నారు. దైవంలా భావించే టీచర్లపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. స్పోర్ట్స్ కోటాలో అవకతవకలు జరిగాయంటూ ఫేక్ ఆరోపణలు చేసినప్పుడే జగన్ దుర్బుద్ధి బయటపడిందని లోకేశ్ విమర్శించారు. క్రీడల్లో ప్రతిభ చూపించి టీచర్ ఉద్యోగాలు సాధించిన వారిని వైసీపీ అవమానిస్తోందని ఆరోపించారు. తమకు న్యాయం చేయాలంటూ స్పోర్ట్స్ కోటా డీఎస్సీ-2025 టీచర్లు విజయవాడ శాప్ కార్యాలయం వద్ద అధికారులను కలిశారని లోకేశ్ తెలిపారు. ఈ సమయంలో వైసీపీకి చెందిన కొందరు వ్యక్తులు టీచర్లపై దాడికి దిగారని ఆరోపించారు. రౌడీ షీటర్లు, గంజాయి, బ్లేడ్ బ్యాచ్‌లను టీచర్లపైకి ఉసిగొల్పారని లోకేశ్ ఆరోపించారు. గురువులపై రాడ్లు, కర్రలతో దాడి చేయడం దారుణమని అన్నారు. టీచర్లపై దాడి చేసిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని లోకేశ్ స్పష్టం చేశారు. వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు, టీచర్ల జోలికి వైసీపీ రావడం మానుకోవాలని సూచించారు.

# సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష

నియమించి పనులను పర్యవేక్షించాలి. ఇక నుంచి కలెక్టర్ ప్రతిరోజు ఆసుపత్రి పనుల పురోగతిపై దృష్టి సారించాలి. త్వరలో ఓపీ సేవలు అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలి" అని సీఎం ఆదేశించారు. అలాగే సనత్‌నగర్ టిమ్స్‌లో స్టాఫ్ క్వార్టర్స్‌ను ఏర్పాటు చేయాలని.. వెంటనే పనులు ప్రారంభించాలన్నారు. సనత్‌నగర్ టిమ్స్ నిర్వహణను ఏజెన్సీకి అప్పగించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

# కోస్తాంధ్రకు భారీ వర్ష సూచన

రెడ్ అలర్ట్ ఇచ్చింది. శ్రీకాకుళం, పార్వతీపురం, విజయనగరం, విశాఖపట్నం, అల్లూరి, అనకాపల్లి, కాకినాడలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. 24న కోనసీమ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, యానాంలకు రెడ్ అలర్ట్.. అల్లూరి, అనకాపల్లి, కృష్ణా జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ ఇచ్చింది. విశాఖపట్నం, కాకినాడలోని పలు ప్రాంతాల్లో ఇవాళ భారీ వర్షం కురిసింది. విశాఖలోని మద్దిపాలెం, హనుమంతవాక, అడవివరంలో రహదారులు జలమయమయ్యాయి. తిరుమలలోనూ ఈదురుగాలులతో భారీ వర్షం కురిసింది.

**వాయుగుండంగా బలపడిన అల్పపీడనం..**

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం.. వాయుగుండంగా బలపడింది. మరో 24 గంటల్లో తీవ్ర వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. బుధవారం రాత్రి విశాఖ-గోపాల్‌పూర్ మధ్య తీరం దాటొచ్చని చెప్పారు. తీరం వెంబడి 50 నుంచి 60 కి.మీ. వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని, వచ్చే నాలుగు రోజులు భారీ వర్షాలు కురవొచ్చని అంచనా వేశారు. మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది.

# సాయికృష్ణ కస్టడీ డెత్: సీఐ సహా ఏడుగురిపై సిట్ చార్జ్‌షీట్

**విజయవాడ, సెప్టెంబర్ 21, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన గాదె సాయి కృష్ణ (25) అనుమానాస్పద కస్టడీ మరణం కేసులో ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) కీలక ముందడుగు వేసింది. ఈ కేసులో కృష్ణలంక పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (ఎస్‌హెచ్‌ఓ) ఎస్.ఎస్.వి.వి. నాగరాజును ప్రధాన నిందితుడిగా (ఏ1) పేర్కొంటూ, మరో ఆరుగురితో కలిపి మొత్తం ఏడుగురిపై సోమవారం విజయవాడ కోర్టులో చార్జ్‌షీట్ దాఖలు చేసింది. సాయికృష్ణను అక్రమంగా అరెస్ట్ చేయడం, కస్టడీలో చిత్రహింసలకు గురిచేయడం, దాని ఫలితంగా అతను మరణించడం, సాక్ష్యాలను నాశనం చేసేందుకు మృతదేహాన్ని దహనం చేయడం వంటి కీలక ఆధారాలను సిట్ కోర్టుకు సమర్పించింది. ఈ కేసులో నాగరాజుతో పాటు హెడ్ కానిస్టేబుళ్లు అశోక్ కుమార్, నాని, సీఐ సన్నిహితుడు గులివిందల సురేశ్, కానిస్టేబుళు బాబూరావు, శ్యామయ్య, హోంగార్డు వెంకట్‌లను నిందితులుగా చేర్చారు. మే 6న పోలీసులు అదుపులోకి తీసుకున్న తర్వాత సాయికృష్ణ అదృశ్యమయ్యాడు. లాకప్‌లో తీవ్రంగా కొట్టడం వల్లే తన కుమారుడు చనిపోయాడని, ఆ తర్వాత మృతదేహాన్ని శ్మశానవాటికలో దహనం చేశారని అతని తల్లి విజయలక్ష్మి ఆరోపించారు. విజయలక్ష్మి ఫిర్యాదు మేరకు జూన్ 19న పోలీసులు భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) లోని సెక్షన్లు 127 (4), 127 (6), 103 (1), 238 కింద కేసు నమోదు చేశారు. అనంతరం ఆమె హైకోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలు చేయడంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ కేసు దర్యాప్తు కోసం ఐజీ (లా అండ్ ఆర్డర్) ఎం. రవిప్రకాశ్ నేతృత్వంలో సిట్‌ను ఏర్పాటు చేసింది. సిట్ రంగంలోకి దిగి జూన్ 21న సస్పెండైన సీఐ నాగరాజును అరెస్ట్ చేసింది. ఇటీవల నిందితుడు సురేశ్ కోర్టులో లొంగిపోయిన నాలుగు రోజుల తర్వాత సిట్ ఈ చార్జ్‌షీట్ దాఖలు చేయడం గమనార్హం.

**దర్యాప్తులో వెలుగులోకి వచ్చిన దారుణం**

సిట్ దర్యాప్తులో సురేశ్ ఇచ్చిన వాంగ్మూలం ఈ కేసులో కీలకంగా మారింది. విచారణ సమయంలో సాయికృష్ణను పోలీస్ స్టేషన్‌లో చూశానని, ఆ తర్వాత మే 12న రాణిగారి తోటలోని ఓ ప్రైవేట్ ఇంట్లో చూడగా, అతను దయనీయ స్థితిలో ఉన్నాడని సురేశ్ అంగీకరించాడు. పోలీసులు తనను ప్రతిరోజూ తీవ్రంగా కొడుతున్నారని సాయికృష్ణ తనతో చెప్పాడని సురేశ్ వెల్లడించాడు. తనతో మాట్లాడుతుండగానే సాయికృష్ణ కుప్పకూలిపోయాడని, హెడ్ కానిస్టేబుళ్లు నాడి చూసి చనిపోయినట్లు నిర్ధారించారని తెలిపాడు. సీఐ నాగార్జున ఆదేశాల మేరకు, ఇద్దరు హెడ్ కానిస్టేబుళ్లు మే 12న అర్ధరాత్రి సమయంలో మృతదేహాన్ని దుప్పటిలో చుట్టి టూ-వీలర్‌పై స్వర్గపురి శ్మశానవాటికకు తరలించగా, తాను బైక్‌పై వారిని అనుసరించానని సురేశ్ వివరించాడు. అక్కడ ముగ్గురూ కలిసి మృతదేహాన్ని దహనం చేసినట్లు చెప్పాడు. సాక్ష్యాలు మిగిలి ఉన్నాయేమోనని నిర్ధారించుకునేందుకు మే 18న నాగరాజు, సురేశ్ మళ్లీ శ్మశానవాటికకు వెళ్లి పరిశీలించినట్లు దర్యాప్తులో తేలింది. అంతేకాకుండా, ఈ విషయాన్ని బయటకు రాకుండా చేసేందుకు సీఐ నాగరాజు.. సాయి కృష్ణ మేనమామలు ముళ్లపూడి నవరం, నాగేశ్వరరావులను కలిసి డబ్బు ఆశ చూపి రాజీకి ప్రయత్నించాడని, కానీ వారు నిరాకరించారని సిట్ తన చార్జ్‌షీట్‌లో పేర్కొంది. రెండు నాన్-బెయిలబుల్ వారెంట్లు పెండింగ్‌లో ఉన్నాయనే కారణంతో మే 5న మార్కాపురంలో సాయికృష్ణను అదుపులోకి తీసుకుని, మరుసటి రోజు కృష్ణలంక పోలీసులకు అప్పగించినట్లు విచారణలో తేలింది.

# ఎడిటర్ వాయిస్

## పవన్ ఏం చెబుతారో.. సర్వత్రా ఉత్కంఠ!

జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఈ నెల 22న కాకినాడ వేదికగా కీలకమైన పార్టీ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశం స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో జరుగుతోంది. దాంతో స్థానిక ఎన్నికల విషయంలో జనసేన వ్యూహాలు ఏమిటి ఆ పార్టీ పోటీ చేసే సీట్లు ఎన్నికల పొత్తులలో వ్యవహరించే విధానం మీద అంతటా ఆసక్తి అయితే ఉంది. ఎందుకంటే 2024 ఫార్ములాను జనసేన నేతలు ఇప్పటికే కాదు కూడదని చెప్పారని అంటున్నారు. అంతే కాదు 30 శాతం సీట్లు తమకు దక్కాలని కోరుకుంటున్నారు అని కూడా ప్రచారంలో ఉంది. అయితే అదే సమయంలో జనసేన అగ్ర నేత మంత్రి నాదెండ్ల మనోహర్ విశాఖలో జరిగిన పార్టీ సమావేశంలో మాట్లాడుతూ బలం ఉన్న చోటనే జనసేన పోటీ పడాలని సూచించినట్లుగా వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలో జరుగుతున్న ఈ కీలక సమావేశం మీద అందరి ఫోకస్ ఉందిపుడు.

**తీవ్ర అసంతృప్తితో :** ఇదిలా ఉంటే నాదెండ్ల మనోహర్ బలం ఉన్న చోట పోటీ పడాలని బాధ్యత కలిగిన పార్టీగా జనసేన వ్యవహరించాలని సూచించినట్లుగా ప్రచారం సాగింది. దీని మీద జనసైనికులు అయితే తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు అని అంటున్నారు. ఎందుకంటే ఈసారి స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయాలని చాలామంది పెద్ద ఎత్తున ఉత్సాహం చూపిస్తున్నారు. ఈ తరహా ప్రకటనలు వారి ఆశల మీద నీళ్ళు చల్లుతున్నాయి. దాంతో ఈ పరిణామాల నేపథ్యంలో జనసేన అధినేత పవన్ వెంటనే ఒక అతి ముఖ్య సమావేశం ఏర్పాటు చేయడంతో పవన్ ఏమి చెబుతారు అన్నది అయితే చర్చకు వస్తోంది.

**పవన్ డెసిషన్ అంటే :** ఇక చూస్తే పవన్ కళ్యాణ్ జనసేన పార్టీ అధినేత హోదాలో ఏది చెప్పినా అదే ఫైనల్ అని అంటున్నారు. ఈసారి ఎక్కువ సీట్లు తీసుకుని కూటమితో కలసి పోటీ చేస్తామని పవన్ కనుక ప్రకటిస్తే ఆ లెక్క వేరే ఉంటుందని అంటున్నారు. ఎందుకంటే దశాబ్దం పైగా జనసేన నాయకులు కానీ క్యాడర్ కానీ పార్టీ కోసం ఎంతగానో శ్రమించారు అని ఇప్పుడు వారికి గ్రౌండ్ లెవెల్ లో అధికారం అందుకునే చాన్స్ వచ్చిందని అంటున్నారు. అదే విధంగా పార్టీలో క్షేత్ర స్థాయిలో ఆశలు ఆకాంక్షలకు పవన్ నిర్ణయాలు ప్రతిబింబిస్తాయని కూడా అనేక మంది భావిస్తున్నారు. అయితే జనసేన కూటమిలో అతి ముఖ్య భాగస్వామి. కాబట్టి ఆచీ తూచీ నిర్ణయాలు తీసుకునే అవకాశాలు ఉంటాయని అంటున్నారు. దాంతో బాలెన్స్డ్ గానే జనసేన విధానాలు కానీ ఆలోచనలు కానీ ఉంటాయని చెబుతున్నారు. అలా కనుక చూస్తే ఏ రకమైన తీర్మానం వెలువడుతుంది అన్నది కూడా ఉత్కంఠను రేపేదిగా ఉంటుందని అంటున్నారు.

**కందులకు బాధ్యతలు :** మరో వైపు చూస్తే జనసేన పార్టీకి సంబంధించి స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రచార సారథ్యాన్ని కో ఆర్డినేట్ చేసుకునే కీలక భూమికను మంత్రి కందుల దుర్గేష్ కి పవన్ అప్పగించారు. దీంతో ఆయన మీద మరింత కొత్త భారాలు పెరిగాయని అంటున్నారు. సౌమ్యుడిగా ఉంటూ అందరికీ కలుపుకుని పోయే కందులకు జనసేన ప్రచార కమిటీ కో ఆర్డినేటర్‌గా బాధ్యతలు అప్పగించడం పట్ల పార్టీలో హర్షం వ్యక్తం అవుతోంది అని అంటున్నారు. అలాగే జనసేన శ్రేణులను ఏకమొత్తంగా ముందుకు నడిపించే సామర్థ్యం ఆయనకు ఉందని అంటున్నారు. మొత్తం మీద చూస్తే చాలా కాలం తరువాత స్థానిక సంస్థల ఎన్నికల ముంగిట పవన్ కాకినాడలో తన పార్టీ శ్రేణులతో నిర్వహించే కీలక సమావేశం మీద జనసేన మాత్రమే కాదు ఏపీ రాజకీయ మొత్తం నిశితంగా చూస్తోంది అని అంటున్నారు.



ఎడిటర్ : కె.సునీల్‌కుమార్

# క్రైమ్ వాయిస్

## ఓపెన్ ఏఐని హ్యాక్ చేసిన టెకీలు

### అందులో ఒకరు ఆంధ్రప్రదేశ్ వాసి – వీరి సూచనతో తప్పుదిద్దుకున్న సంస్థ



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఏపీకి చెందిన ఓ యువకుడు సహా ముగ్గురు టెక్ పరిశోధకులు ప్రసిద్ధ ఏఐ టూల్ 'ఓపెన్ ఏఐ' వ్యవస్థను హ్యాక్ చేసి సంచలనం సృష్టించారు. ఆ సంస్థ నిర్వహించిన బగ్ బౌంటీ ప్రోగ్రామ్‌లో భాగంగా దీనిని నిర్వహించారు. ఓపెన్ ఏఐ ఇటీవల బగ్ బౌంటీ ప్రోగ్రామ్ నిర్వహించింది. ఇందులో సైబర్ సెక్యూరిటీ స్టార్టప్ హ్యాక్‌ట్రాన్ ఏఐకు చెందిన హర్ష్ జైశ్వాల్, మోహన్ పెదపాటి, రాహుల్ మైనీలు పాల్గొన్నారు. ఆ ముగ్గురూ 72 గంటల పాటు కృషి చేసి, ఓపెన్ ఏఐ ప్రైవేట్ రిపాజిటరీలో లోపాన్ని గుర్తించి, యాక్సెస్ చేయగలిగారు. అనంతరం ఈ విషయాన్ని ఓపెన్ ఏఐకు తెలియజేశారు. ఆ విషయాన్ని నిర్ధారించుకున్న వెంటనే లోపాన్ని సరిచేసుకున్న ఓపెన్ ఏఐ.. వీరికి 6,500 డాలర్ల (సుమారు రూ.6.23 లక్షలు) రివార్డు అందించింది. **10 వరకు ప్రభుత్వ పాఠశాలలోనే:** ఓపెన్ ఏఐని హ్యాక్ చేసిన బృందంలో ఒకరైన మోహన్ పెదపాటి.. హ్యాక్‌ట్రాన్ ఏఐ సహ వ్యవస్థాపకుల్లో ఒకరు. ఆ సంస్థకు సీటీవోగానూ వ్యవహరిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని రాజమహేంద్రవరం సమీప కొండగుంటూరు ప్రాంతానికి చెందిన ఆయన.. సంపత్‌నగర్‌లోని ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించారు. నూజివీడు ఆర్‌జీయూకేటీలో ఇంజినీరింగ్ పూర్తిచేశారు. ఎథికల్ హ్యాకింగ్‌పై ఆసక్తితో ఇంజినీరింగ్ పూర్తయిన వెంటనే సైబర్ సెక్యూరిటీ కంపెనీ స్థాపించారు. అనేక సంస్థలకు చెందిన బగ్‌లను గుర్తించి ప్రత్యేక గుర్తింపు పొందారు. తాను ప్రస్తుతం హైదరాబాద్‌లో ఉంటున్నట్లు మోహన్ తెలిపారు.

## నందన దంపతులపై సీఎం ప్రజావాణిలో ఫిర్యాదు



**సోమాజిగూడ, విశ్వం వాయిస్ న్యూస్ :** యూకేలో స్థిరపడిన యూట్యూబర్ నందన, ఆమె భర్త మధుకర్.. అక్కడ ఉద్యోగాలు, వీసాలు ఇప్పిస్తామంటూ అమాయక నిరుద్యోగులను మోసగిస్తున్నారని ఆరోపిస్తూ పలువురు బాధితులు సీఎం ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. బాధితులు బేగంపేటలోని జ్యోతిబాపులే ప్రజాభవన్‌లో నిర్వహించే సీఎం ప్రజావాణిలో ఇన్‌ఛార్జి, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షురాలు గద్వాల విజయలక్ష్మి, ప్రజావాణి స్టేట్ నోడల్ అధికారి విద్యాసాగర్, ఎన్‌ఆర్ఐ సలహా కమిటీ ఛైర్మన్, అంబాసిడర్ డా.వినోద్‌కుమార్‌లను కలిసి తమ గోడు వినిపించారు. యూకే ప్రభుత్వం తమ కన్సల్టెన్సీ కంపెనీకి ఉద్యోగులను నియమించుకునే అనుమతి ఇచ్చిందని నందన, ఆమె భర్త మధుకర్ నమ్మబలికారని తెలిపారు. స్టూడెంట్, విజిటర్ వీసాలపై యూకే వెళ్లి, వీసా గడువు ముగియనున్న వారికి ఉద్యోగ వీసా ఇప్పిస్తామని నమ్మించి ఒక్కొక్కరి నుంచి రూ.25లక్షల– రూ.95లక్షల వరకు వసూలు చేశారని ఆరోపించారు. వారి కన్సల్టెన్సీ సంస్థ సమర్పించిన పత్రాలు నకిలీవని తేలడంతో యూకే ప్రభుత్వం పలువురు బాధితులపై తీవ్ర చర్యలు తీసుకుందని వివరించారు. తెలంగాణలోని వికారాబాద్, జగిత్యాల, నిజామాబాద్ జిల్లాలతో పాటు ఆంధ్రప్రదేశ్, గుజరాత్ రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో బాధితులు ఉన్నట్లు చెప్పారు. రాష్ట్ర డీజీపీతో పాటు ఈడీకి ఫిర్యాదు చేయాలని, తాము పూర్తి సహకారం అందిస్తామని ప్రజావాణి సభ్యులు హామీ ఇచ్చారు.

## ఇన్వర్టర్ షార్ట్‌సర్క్యూట్‌తో.. ఇంట్లో భారీ పేలుడు



**అమలాపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఇంట్లో ఇన్వర్టర్‌లో షార్ట్‌సర్క్యూట్ కారణంగా భారీ పేలుడు సంభవించింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో ప్రధానోపాధ్యాయుడు మలిశెట్టి సత్యనారాయణమూర్తి దంపతులు, ఇద్దరు కుమారులు నివసిస్తున్నారు. మూర్తి దంపతులు శనివారం రాత్రి కింది గదిలో, కుమారులు షణ్ముఖసాయి, చరణ్‌సాయి మొదటి అంతస్తులో నిద్రించారు. ఆదివారం తెల్లవారుజాము 4.30 గంటల సమయంలో మొదటి అంతస్తులో భారీ శబ్దం వచ్చింది. పడక గదిలోని పరుపునకు మంటలు అంటుకోవటంతో పాటు పేలుడు ధాటికి అదే అంతస్తులోని మరో గది, వరండా, వంటగది దెబ్బతిన్నాయి. కిటికీలు, ద్వారం, సీలింగ్ ఊడిపడ్డాయి. షణ్ముఖసాయి గాయాలతో, చరణ్ సురక్షితంగా బయటపడ్డారు. ఇల్లు అన్నివైపులా మూసేసి ఉండటం, ఇన్వర్టర్ షార్ట్‌సర్క్యూట్, పేలుడు కారణంగా ఈ ప్రమాదం సంభవించి ఉంటుందని డీఎస్పీ ప్రసాద్ తెలిపారు.

## బేగంపేటలో భారీ చోరీ..

### 81 తులాల బంగారం, రూ.14.75 లక్షలు మాయం

**పంజాగుట్ట, విశ్వం వాయిస్ న్యూస్ :** హైదరాబాద్‌లోని పంజాగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో భారీ చోరీ జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బేగంపేట ఉమానగర్‌లో శ్రీనాథ్ నాయుడు కుటుంబం నివసిస్తోంది. ఇంటి బీరువాలో ఉంచిన నగదు, బంగారం మాయమైనట్లు ఆలస్యంగా గుర్తించిన యజమాని.. పోలీసులకు ఫిర్యాదు చేశారు. 81 తులాల బంగారం, రూ.14.75 లక్షలు చోరీకి గురైనట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇంట్లో పనిచేసే వారి వివరాలను అందజేశారు. ఈ క్రమంలోనే ముగ్గురు అనుమానితులను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

## యువతికి వీడియో కాల్ చేసి కానిస్టేబుల్ ఆత్మహత్య

**హైదరాబాద్, విశ్వం వాయిస్ న్యూస్ :** ఓ యువతికి వీడియో కాల్ చేసి ఇంట్లోనే కానిస్టేబుల్ ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన మూసారాంబాగ్‌లోని శాలివాహననగర్‌లో చోటుచేసుకుంది. ప్రాథమిక సమాచారం ప్రకారం.. కానిస్టేబుల్ ముత్తె చంద్రశేఖర్ (35) మలక్‌పేట పీఎస్‌లో రైటర్‌గా విధులు నిర్వర్తిస్తున్నాడు. ఆదివారం అర్ధరాత్రి ఓ యువతికి వీడియో కాల్ చేసి ఉరివేసుకుంటున్నట్లు చెప్పాడు. వెంటనే ఆమె చైతన్యపురి పోలీసులకు సమాచారం ఇచ్చింది. చైతన్యపురి పోలీసులు మలక్‌పేట పీఎస్‌కు ఈ విషయాన్ని తెలిపారు. దీంతో పోలీసులు ఘటనాస్థలికి వెళ్లి మృతదేహాన్ని పరిశీలించారు. దీనిపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## నవ్వగానే కళ్ల పక్కన ముడతలు కనిపిస్తున్నాయా?

### ఇలా చేస్తే తగ్గించుకోవచ్చు!




నవ్వనప్పుడు కళ మూలల దగ్గర చిన్న చిన్న గీతలు కనిపించడం చాలామందిలో సహజంగా కనిపించే మార్పే. వీటినే సాధారణంగా 'క్రోస్ ఫీట్' లేదా ఫైన్ లైన్స్ అని పిలుస్తారు. మొదట నవ్వనప్పుడు లేదా కళు చిన్నగా చేసినపుండు మాత్రమే కనిపించే ఈ గీతలు, కాలక్రమంలో ముఖం రిలాక్స్‌గా ఉన్నప్పటికి కనిపించేలా మారవచ్చు. వయసు పెరిగడంతో చర్మంలో కోల్లాజెనే, ఎలాస్తిసిటీ తగ్గడం, చర్మం పొడిబారడం పంటి సహజ మార్పులు టీనికి కారణవపుతాయి.



**కళ్ల చుట్టూ ముడతలకు ప్రధాన కారణాలు:**

- వయసు పెరగడం
- సూర్యకిరణాలకు ఎక్కువగా గురికావడం
- పదేపదే కళను చిన్నగా చేయడం లేదా నవ్వడం
- పొగతాగడం
- కాలుష్యం
- జన్యపరమైన అంశాలు

సరైన సన్ ప్రొటెక్షన్, మాయశ్చరైజర్, తగిన స్కిన్ కర్ అలవాట్లు పాటంచడం ద్వారా ముందస్తు చర్మ వృద్ధాప్యాన్ని కొంతవరకు తగ్గించుకోవచ్చు.

**1 నవ్వతే కళ్ల దగ్గర ముడతలు ఎంచుకు వస్తాయి?**



మనము నవ్వనప్పుడు కళ్ల చుట్టూ ఉన్న ముఖ కండరాలు కదులుతాయి. అలాగే ఎండలో కళు చిన్నగా చేయడం, తరచుగా ముఖ కవళికలు మార్చడం వల్ల చర్మం కింద చిన్న గీతలు పదేపదే పర్చడతాయి. వయసు పెరిగే కొద్ది చర్మం మునుపటిలా సులభంగా తిరిగి తన అక్మతికి రావడం తగ్గుతుంది. దీంతో తెలి తాత్కాలికంగా కనివించేన గీతలు క్రమంగా స్థిరిమైన ముడతలుగా మారవచ్చు.

**2 వయసు పెరగడం కూడా ముఖ్య కారణమే**



వయసు పెరిగే కొద్దీ చర్మం సహజంగానే పలుచగా, పొడిగా మారుతుంది. లోపలి పొరల్లో కొల్లాజెన్, ఎలాస్టిసిటీ, కొవ్వ తగ్గడం వల్ల చర్మం బిగుతు తగ్గుతుంది. ఫలితంగా కళ చుట్టూ, నోటి చుట్టూ, మెడ ప్రాంతాల్లో ముడతలు ఎక్కువగా కనిసించవచ్చు.

**3 ఎండకు ఎక్కువగా తిరిగితే త్వరగా ముడతలు**



అతినీలలోహిత కిరణాలు చర్మంలోని కొల్లాజెన్, ఎలాస్టిన్‌పై ప్రభావం చూపుతాయి. దీంతో చర్మం బలాన్ని, సాగే గుణాన్ని కోల్పోయి ముందుగా ముడతలు కనిపించే అవకాశం ఉంటుంది. కాబట్టి సన్ ప్రొటెక్షన్ చాలా ముఖ్యం.

**4 రోజా సన్‌స్క్రీన్ ఉపయోగించడం**



చర్మవ్యాధి నిపుణుల సూచనల ప్రకారం భాడే-స్పెక్ట్రమ్ SPF 30 లేదా అంతకంటే ఎక్కువ ఉన్న సన్‌స్క్రీన్‌ను ప్రతిరోజా ఉపయోగించడం ముందస్తు చర్మ వృద్ధాప్యాన్ని తగ్గించడంలో సహాయపడతుంది. బయట ఎక్కువసేపు ఉంటే మళ్లీ అప్లై చేయడం, సన్‌గ్లాసెస్, టోపీ వంటి సూర్యరక్షణ చర్యలు తీసుకోవడం ఉపయోగకరం.

**5 మాయశ్చరైజర్‌తో ఫైన్ లైన్స్ కొంత తగ్గినటు కనివించవచ్చు**



చర్మం పొడిబారినప్పుడు చిన్న గీతలు మరింత స్పష్టంగా కనిపించవచ్చు. మాయశ్చరైజర్ చర్మంలో తేమను నిలుపుకోవడం ద్వారా ఫైన్ లైన్స్ తగ్గవచ్చు. కాటీ మాయశ్చరైజర్ పూర్తిగా పర్చిడిన లోతైన ముడతలను పూర్తిగా తొలగించదు.

**6 రెటినాల్, రెటినాయడ్స్ గురించి తెలుసుకోవాలి**



రెటినాయడ్స్ విటమిన్-ఎ ఆధారిత పదార్థాలు. ఇవి చర్మ కణాల టర్నోవర్‌ను పెంచడంలో, కొల్లాజెన్‌ను ప్రభావం చేయడంలో సహాయపడతాయి. అయితే ఇవి అందరి చర్మానికి సరిపోమ. చర్మవ్యాధి నిపుణుడి సలహాతోనే ఉపయోగించాలి. పొడిబారడం, మంట లేదా చికాకు రావచ్చు. గర్భధారణలో వాడకూడదు.

**7 ఇప్పటికే ముడతలు ఎక్కువగా ఉంటే?**



కళ్ల చుట్టూ ముడతలు స్పష్టంగా కనిపిస్తుంటే డెర్మటాలజిస్ట్‌ను సంప్రదించి చర్మ పరిస్థితికి అనుగుణంగా చికిత్స తీసుకోవచ్చు. అవసరాన్ని బట్టి ప్రిస్క్రిప్షన్ రెటినాయడ్స్, కెమికల్ పీల్స్, లేజర్ వంటి విధానాలు లేదా బోటాక్స్ వంటి చికిత్సలను వైద్యులు సూచించవచ్చు. ఏ చికిత్స సరిపోతుందనేది చర్మ పరిస్థితి, ముడతల తీవ్రత, వయసు తదితర అంశాలపై ఆధారపడి ఉంటుంది.

**8 రోజువారీగా పాటించాల్సిన జాగ్రత్తలు**

- సన్‌స్క్రీన్ వాడటం
- చర్మాన్ని తేమగా ఉంచడం
- ట్యానింగ్‌ను నివారించడం
- పొగతాగడం మానేయడం
- ఒకేసారి చాలా యాంటీ ఏజింగ్ ఉత్పత్తులను ఉపయోగించకపోవడం
- కొత్త ఉత్పత్తులను జాగ్రత్తగా ప్రారంభించడం



# విశ్వం వాయిస్

అవినీతిపై - అక్షర సమరం...

VISWAMVOICE TELUGU DAILY

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఎడిషన్లు

మంగళవారం, 22 సెప్టెంబర్, 2026

4

www.viswamvoice.com

సత్యం • సమగ్రం • సమాజ బాధ్యత

www.viswamvoice.com





# వైసీపీ నేతల తీరుపై కూటమి నేతల తీవ్ర ఆగ్రహం

## ఉనికి కోసమే దేవుని పేరుతో రాజకీయాలు చేయడం సరికాదు – అభివృద్ధిపై చర్చకు తాము సిద్ధం.. వైసీపీ నేతలు సిద్ధమా



**రామచంద్రపురం, సెప్టెంబర్ 21, విశ్వం వాయిస్ న్యూస్ :** వైసీపీ నేతలు రాజకీయ ఉనికిని కాపాడుకునేందుకే దేవాలయ అంశాలను రాజకీయాలకు ఉపయోగించుకుంటున్నారని కూటమి పార్టీ నాయకులు ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంతరాయ్, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, క్లస్టర్ 2 ఇన్చార్జ్ కంచుమర్తి బాబురావు, అమలాపురం పార్లమెంటు అధికార ప్రతినిధి సిర్రా సురేష్, సీనియర్ నేత రవ్వా భూషణంలు విమర్శించారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా కూటమి నేతలు మాట్లాడుతూ మంత్రి వాసంశెట్టి సుభాష్‌పై వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పిల్లి సూర్యప్రకాష్, ఇతర వైసీపీ నాయకులు చేస్తున్న విమర్శలు రాజకీయ ఆరోపణలకే పరిమితమవుతున్నాయని అన్నారు. ప్రజల మద్దతుతో ఎన్నికై ప్రజా సమస్యల పరిష్కారం, నియోజకవర్గ అభివృద్ధిపై మంత్రి సుభాష్ పనిచేస్తున్నారని పేర్కొన్నారు. ద్రాక్షారామంలోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయానికి సంబంధించిన అంశంపై వైసీపీ నేతలు చేస్తున్న విమర్శలు ప్రజలను అయోమయానికి గురిచేసేలా ఉన్నాయని వారు అన్నారు. ఆలయానికి సంబంధించిన పరిపాలనా, చట్టపరమైన అంశాలు దేవాదాయ శాఖ పరిధిలో ఉంటే, వాటిని రాజకీయ వివాదంగా మార్చడం సరికాదన్నారు. మంత్రి సుభాష్‌కు దేవాలయాలపై భక్తి, ఆలయాల అభివృద్ధిపై ఆసక్తి ఉందని కూటమి నేతలు తెలిపారు. నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై మాట్లాడకుండా ఆలయ అంశాన్ని రాజకీయ చర్చగా మార్చడం వల్ల ప్రజలకు ఎలాంటి ప్రయోజనం ఉండదన్నారు. ప్రతి అంశంపై కోర్టులను ఆశ్రయించే వైసీపీ నాయకులు ప్రసన్నాంజనేయ స్వామి ఆలయానికి సంబంధించిన అంశంపై తమ అభ్యంతరాలు ఉంటే చట్టపరమైన మార్గాలను ఎందుకు అనుసరించలేదని ప్రశ్నించారు. ఆలయ వ్యవహారాల్లో భక్తుల మనోభావాలు, చట్టపరమైన ప్రక్రియ రెండింటినీ గౌరవించాల్సిన అవసరం ఉందన్నారు. వైసీపీ నాయకులు మీడియాపై చేసిన వ్యాఖ్యలను కూడా కూటమి నేతలు తప్పుబట్టారు. ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకువస్తున్న జర్నలిస్టులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని, సంబంధిత నాయకులు తమ వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని మీడియాకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. పిల్లి సూర్యప్రకాష్‌పై రాజకీయ విమర్శలు చేస్తూ.. ఆయనకు రాజకీయంగా తండ్రి వారసత్వం ద్వారా వచ్చిన గుర్తింపు ఉందని, అయితే ప్రజా జీవితంలో వ్యక్తిగతంగా తనదైన రాజకీయ అనుభవాన్ని నిరూపించుకోవాల్సిన అవసరం ఉందని కూటమి నేతలు వ్యాఖ్యానించారు. కూటమి పార్టీల్లోని నాయకులు కింది స్థాయి నుంచి రాజకీయంగా ఎదిగారని, తమ రాజకీయ ప్రయాణం ప్రజా కార్యకలాపాలు, పార్టీ బాధ్యతల ద్వారా సాగిందన్నారు. రామచంద్రపురం నియోజకవర్గ అభివృద్ధిపై వైసీపీ నాయకులకు చర్చించాలనే ఆసక్తి ఉంటే తాము సిద్ధంగా ఉన్నామని కూటమి నేతలు తెలిపారు. గత ప్రభుత్వ కాలంతో పోలిస్తే ప్రస్తుత కాలంలో చేపట్టిన అభివృద్ధి పనులపై వాస్తవాలను ప్రజల ముందు ఉంచేందుకు సిద్ధమన్నారు. డీఎస్సీ ద్వారా ఉద్యోగాలు పొందిన ఉపాధ్యాయులను కూడా రాజకీయ విమర్శల్లోకి తీసుకురావడం సరికాదని వారు అన్నారు. ఉద్యోగ నియామకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై రాజకీయ విమర్శలు చేయడం వల్ల లబ్ధిదారుల మనోభావాలు దెబ్బతింటాయని పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో రాజకీయ పార్టీల మధ్య విమర్శలు సహజమేనని, అయితే వ్యక్తిగత విమర్శలకు బదులుగా అభివృద్ధి, ప్రజా సమస్యలు, భవిష్యత్ కార్యాచరణపై చర్చ జరగాలని కూటమి నేతలు సూచించారు. రామచంద్రపురం నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు ప్రతిపక్షం కూడా నిర్మాణాత్మకంగా సహకరించాలని వారు కోరారు. ప్రజా సమస్యల పరిష్కారం, నియోజకవర్గ అభివృద్ధి ప్రధాన లక్ష్యాలుగా రాజకీయ పార్టీలు పనిచేయాలని కూటమి నేతలు పేర్కొన్నారు. ఈ సమావేశంలో కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వన్నె చింతలపూడిలో మెగా ఉచిత కంటి వైద్య శిబిరం



**అమలాపురం, సెప్టెంబర్ 21, విశ్వం వాయిస్ న్యూస్ :** అడాప్ట్ ఎ విలేజ్ గ్లోబల్ ఫౌండేషన్ (అమెరికా) దత్తత గ్రామమైన వన్నె చింతలపూడిలో క్షత్రియ సేవా సమితి ఆధ్వర్యంలో మెగా ఉచిత కంటి వైద్య శిబిరాన్ని బుధవారం నిర్వహించనున్నారు. డివైన్ ఐ ఫౌండేషన్, పరమహంస యోగానంద కంటి ఆసుపత్రి, వేమగిరి (ఎల్‌వీ ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ సాంకేతిక భాగస్వామ్య సంస్థ) సహకారంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నారు. వన్నె చింతలపూడి క్షత్రియ కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించే ఈ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అడాప్ట్ ఎ విలేజ్ గ్లోబల్ ఫౌండేషన్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కోఆర్డినేటర్ నడింపల్లి వెంకటరామరాజు తెలిపారు. శిబిరంలో కంటి వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు, ఆపరేషన్లు అవసరమైన వారిని అదే రోజు వేమగిరిలోని ఆసుపత్రికి తరలించనున్నట్లు తెలిపారు. బీపీ, షుగర్ ఉన్న వారు తమకు అవసరమైన మందులను వెంట తీసుకురావాలని సూచించారు. శిబిరానికి వచ్చే వారికి ఉచిత ప్రయాణం, భోజన సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. వైద్య శిబిరానికి హాజరయ్యే వారు తప్పనిసరిగా తెల్ల రేషన్ కార్డు లేదా ఆధార్ కార్డుతో పాటు మొబైల్ నంబర్ తీసుకురావాలని సూచించారు. మరిన్ని వివరాలకు 9440147985 నంబర్‌ను సంప్రదించాలని నడింపల్లి వెంకటరామరాజు తెలిపారు.

### యువత క్రీడాకారుల అవసరాలకు

# అనుగుణంగా వసతులు

## నగరాన్ని స్పోర్ట్స్ హబ్‌గా తీర్చిదిద్దుతాం - ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

## రూ.34.83 లక్షలతో 50వ డివిజన్‌లో స్పోర్ట్స్ పార్క్ ప్రారంభం



**రాజమహేంద్రవరం, సెప్టెంబర్ 21, విశ్వం వాయిస్ న్యూస్ :** నగరంలోని యువత, క్రీడాకారుల అవసరాలకు అనుగుణంగా క్రీడా మౌలిక వసతులను విస్తరిస్తూ నగరాన్ని స్పోర్ట్స్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని రాజమహేం ద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీని వాస్ అన్నారు. స్థానిక 50వ డివి జన్‌లో గ్లో గార్డెన్ పక్కన రూ.34.83 లక్షలతో అభివృద్ధి చేసిన స్పోర్ట్స్ పార్కును సోమవారం ఆయన ప్రారం భించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాసు మాట్లాడుతూ నగరంలో పార్కు ల అభివృద్ధిలో భాగంగా ప్యాకేజ్-3 కింద సుమారు ఏడు పార్కులను రూ.2 కోట్లతో అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా 50వ డివిజన్‌లోని ప్రాంగణాన్ని స్పోర్ట్స్ పార్కుగా తీర్చిదిద్దామన్నారు. పార్కు లోకి ప్రవేశించిన వెంటనే వాలీబాల్ కోర్టు, కబడ్డీ కోర్టు, బాస్కెట్‌బాల్ కోర్టులను ఏర్పాటు చేశామని, ఇప్పటికే ఉన్న ఓపెన్ జిమ్‌కు ఫేస్‌లిఫ్ట్ చేయడంతో పాటు వాకింగ్ ట్రాక్, సబ్ మెర్సిబుల్ మోటార్లు, హైమాస్ట్ లైటింగ్ తదితర సదుపాయాలు కల్పించినట్లు వివరించారు. కూటమి ప్రభుత్వం అధి కారంలోకి వచ్చిన తర్వాత రాజమహేంద్ర వరాన్ని క్రీడా హబ్‌గా అభివృద్ధి చేసేందుకు అనేక చర్యలు చేపట్టామన్నారు. వివిఎల్ పురం సమీపంలోని లారీ స్టాండ్ ప్రాంతంలో మల్టీపర్పస్ స్పోర్ట్స్ కాం ప్లెక్స్ అరేనా-2 నిర్మాణ పనులు కొన సాగుతున్నాయని, రూ.14 కోట్లతో చేపట్టిన ఈ ప్రాజెక్టును 2027 ఫిబ్రవరిలో ప్రారంభించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఒక్క స్పోర్ట్స్ కాంప్లెక్స్‌తో నగరంలోని అన్ని ప్రాంతాల క్రీడాకారుల అవసరాలను తీర్చడం సాధ్యం కాదని, అందుకే అందుబాటులో ఉన్న ప్రాంతాలను గుర్తించి అక్కడక్కడా క్రీడా వసతులను కల్పిస్తున్నామని పేర్కొన్నారు. ఎస్‌కేవీటీ కళాశాలలో శాప్ డిపార్ట్‌మెంట్ నుంచి రూ.20 లక్షలతో బాస్కెట్‌బాల్ కోర్టు అభివృద్ధికి నిధులు మంజూరు చేయించామని, త్వరలోనే పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. స్పోర్ట్స్ పార్కులో కబడ్డీ కోర్టును ప్రారంభించిన సందర్భంగా క్రీడాకారులు తమకు మ్యాట్లు అవసరమని కోరారని, జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీలు మ్యాట్లపైనే జరుగుతున్నందున వారి విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకున్నామని చెప్పారు. ఎన్నికల సమయంలో రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గాన్ని క్రీడల హబ్‌గా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చానని, ఆ దిశగా ఇప్పటికే చర్యలు ప్రారంభించామని ఆదిరెడ్డి శ్రీనివాస్ తెలిపారు. ఇంకా చేయాల్సిన పనులు అనేకం ఉన్నాయని, యువత, క్రీడాకారుల ఆలోచనలు, అవసరాలకు అనుగుణంగా నగరంలో క్రీడా మౌలిక వసతులను మరింత అభివృద్ధి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, క్రీడాకారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# కోనసీమలో పీఎంకేకు పెరుగుతున్న ఆదరణ

## రెండు రోజుల్లో నాలుగు, ఐదు గ్రామాల్లో భారీగా చేరికలు – కోనసీమ జిల్లా కోఆర్డినేటర్ గౌతమ్ కొల్లు

**అమలాపురం, సెప్టెంబర్ 21, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్‌లో పీఎంకే పార్టీ విస్తరణలో భాగంగా కోనసీమ జిల్లాకు తమిళనాడు నుంచి నియమితులైన పీఎంకే పార్టీ ప్రతినిధులు వివిధ నియోజకవర్గాలు, మండలాలు, గ్రామాల్లో పర్యటిస్తున్నారు. పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడమే లక్ష్యంగా చేపట్టిన ఈ పర్యటనలకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని కోనసీమ జిల్లా పీఎంకే పార్టీ కోఆర్డినేటర్ గౌతమ్ కొల్లు తెలిపారు. తమిళనాడు పీఎంకే పార్టీ స్టేట్ ఎలక్షన్ వర్కింగ్ కమిటీ సెక్రటరీ మిస్టర్ జైరామన్, స్టేట్ వైస్ ప్రెసిడెంట్ మెట్టూరు రామకృష్ణన్ కోనసీమ జిల్లాలో పర్యటించి వివిధ ప్రాంతాల్లో పార్టీ కార్యకర్తలు, గ్రామ ప్రతినిధులు, ప్రజలతో సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలు గ్రామాలకు చెందిన ప్రతినిధులకు పీఎంకే పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ విధానాలు, ప్రజా సమస్యలపై పీఎంకే పోరాటాలు, భవిష్యత్ కార్యాచరణను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా గౌతమ్ కొల్లు మాట్లాడుతూ పీఎంకే పార్టీకి సుదీర్ఘ చరిత్ర, ప్రజా ఉద్యమాల అనుభవం ఉందన్నారు. డాక్టర్ అన్బుమణి రాందాస్ నాయకత్వంలో పార్టీ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతోందని తెలిపారు. ప్రజలకు అవసరమైన అనేక కార్యక్రమాలు, విధానాల కోసం పీఎంకే పార్టీ గతంలో చేసిన కృషి దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిందన్నారు. 108 అంబులెన్స్ సేవలు, ఆశా వర్కర్ల వ్యవస్థ, జాతీయ గ్రామీణ ఆరోగ్య కార్యక్రమం వంటి ప్రజారోగ్య రంగానికి సంబంధించిన కార్యక్రమాల రూపకల్పనలో అన్బుమణి రాందాస్ కీలకంగా వ్యవహరించారని గౌతమ్ కొల్లు పేర్కొన్నారు. ఫుడ్ సేఫ్టీ అథారిటీ ఆఫ్ ఇండియా ఏర్పాటుతో పాటు ఓబీసీ రిజర్వేషన్లు, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు సంబంధించిన రిజర్వేషన్ల అంశాలపై కూడా పీఎంకే పార్టీ ప్రజా సమస్యలపై తన వాణిని వినిపించిందన్నారు. ప్రజల పక్షాన నిలబడి వారి సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లడం, ప్రజలకు అవసరమైన హక్కులు, సౌకర్యాల కోసం పోరాడటం పీఎంకే పార్టీ విధానమని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లోకి పీఎంకే పార్టీ విస్తరించడం సంతోషకరమైన పరిణామమని, కోనసీమ జిల్లాలో పార్టీ ప్రతినిధుల



పర్యటనలకు ప్రజల నుంచి వస్తున్న స్పందన ఉత్సాహాన్ని కలిగిస్తోందన్నారు. రాజోలు నియోజకవర్గ ఇన్‌చార్జ్ నవీన్ పెమ్మాడి ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన సమావేశంలో కూడా పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారని తెలిపారు. ఈ సందర్భంగా సుమారు 70 నుంచి 80 మందికి పీఎంకే పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించినట్లు చెప్పారు. గత రెండు రోజుల్లోనే నాలుగు, ఐదు గ్రామాల్లో పెద్ద సంఖ్యలో ప్రజలు పీఎంకేలో చేరడం పార్టీ పట్ల పెరుగుతున్న ఆసక్తికి నిదర్శనమన్నారు. కోనసీమ జిల్లాలోని మరిన్ని నియోజకవర్గాలు, మండలాలు, గ్రామాల్లో పార్టీ కార్యక్రమాలను విస్తృతం చేయనున్నట్లు గౌతమ్ కొల్లు తెలిపారు. ఇతర జిల్లాల్లోనూ పీఎంకే పార్టీకి చెందిన ప్రతినిధులు పర్యటిస్తూ పార్టీ విస్తరణ కార్యక్రమాలను కొనసాగిస్తున్నారని చెప్పారు. రాబోయే రోజుల్లో ఆంధ్రప్రదేశ్‌లో పీఎంకే పార్టీ ప్రజా సమస్యలపై మరింత విస్తృతంగా పనిచేస్తుందని, రాష్ట్ర రాజకీయాల్లో తనదైన ముద్ర వేసే దిశగా ముందుకు సాగుతుందని గౌతమ్ కొల్లు మీడియాకు తెలిపారు.












# చిన్నారి వైద్యానికి మంత్రి సుభాష్ మానవతా హస్తం

## అరుదైన బ్లడ్ ఇన్ఫెక్షన్‌తో బాధపడుతున్న మహిశ్రీకి ఆర్థిక సాయం
## "నేనున్నా" అంటూ తల్లిదండ్రులకు భరోసా ఇచ్చిన మంత్రి సుభాష్



**రామచంద్రపురం, సెప్టెంబర్ 21, విశ్వం వాయిస్ న్యూస్ :** అరుదైన బ్లడ్ ఇన్ఫెక్షన్ వ్యాధితో బాధపడుతున్న చిన్నారి వైద్యానికి రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ మానవతా దృక్పథంతో అండగా నిలిచారు. పేద కుటుంబానికి చెందిన చిన్నారి వైద్యానికి అవసరమైన రెండు ఖరీదైన ఇంజక్షన్లను సమకూర్చి, ఆ కుటుంబానికి ఆర్థిక సహాయంతో పాటు మానసిక ధైర్యాన్ని అందించారు. రామచంద్రపురం రూరల్ మండలం అన్నయ్యపేటకు చెందిన దవల వెంకటేశ్వరరావు, కరుణ జ్యోతి దంపతుల కుమార్తె మహిశ్రీ అరుదైన బ్లడ్ ఇన్ఫెక్షన్ వ్యాధితో బాధపడుతోంది. చిన్నారి ఆరోగ్య పరిస్థితిని పరిశీలించిన వైద్యులు చికిత్సలో భాగంగా ప్రతినెల రెండు ఖరీదైన ఇంజక్షన్లు అవసరమని సూచించారు. ఒక్కో ఇంజక్షన్ సుమారు రూ.22 వేల వరకు ఖర్చవుతుండటంతో, పేద కుటుంబానికి చెందిన తల్లిదండ్రులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. చిన్నారి పరిస్థితిని కూటమి పార్టీ నాయకులు సలాది శ్రీను ద్వారా తెలుసుకున్న మంత్రి వాసంశెట్టి సుభాష్ వెంటనే స్పందించారు. చిన్నారి ఆరోగ్య పరిస్థితిని మానవతా కోణంలో అర్థం చేసుకుని, తన వంతు సహాయం చేయాలని ముందుకొచ్చారు. వైద్యానికి అవసరమైన రెండు ఇంజక్షన్లను 44 వేలుతో కొనుగోలు చేసి చిన్నారి కుటుంబానికి అందించారు. అంతేకాకుండా, భవిష్యత్తులో కూడా వైద్యానికి అవసరమైన సహాయం అందిస్తానని మంత్రి సుభాష్ హామీ ఇచ్చారు. "ఆందోళన చెందవద్దు.. నేనున్నాను" అంటూ చిన్నారి తల్లిదండ్రులకు ధైర్యం చెప్పి, వారి కష్టకాలంలో అండగా నిలిచారు. ఆపదలో ఉన్న కుటుంబాలకు కేవలం ఆర్థిక సహాయం అందించడమే కాకుండా, వారి బాధను తన బాధగా భావించి, వారికి మానసిక ధైర్యాన్ని కల్పించడం మంత్రి సుభాష్ సేవా దృక్పథానికి నిదర్శనమని కూటమి పార్టీ నాయకులు పేర్కొన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న చిన్నారి పట్ల మంత్రి సుభాష్ చూపిన మానవత్వం, ఆప్యాయత, సేవాభావం పట్ల మహిశ్రీ తల్లిదండ్రులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. కష్టకాలంలో తమ కుటుంబానికి అండగా నిలిచి, తమ చిన్నారి వైద్యానికి సహాయం చేసిన మంత్రి సుభాష్‌ను వారు అభినందించారు. మంత్రి సుభాష్ వెంట జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, రూరల్ మండల అధ్యక్షులు కొత్తపల్లి శ్రీనుబాబు, రాష్ట్ర బీసీ సెల్ నాయకులు పెంకే సాంబశివరావు, సలాది శ్రీను తదితరులు ఉన్నారు.

# పోషకాహారమే సంపూర్ణ ఆరోగ్యం

## సూపర్ వైజర్ జహంగీర్ సుల్తానా బేగం





**రావులపాలెం, సెప్టెంబర్ 21, విశ్వం వాయిస్ న్యూస్ :** పోషకాహారం తీసుకోవడం మూలంగా సంపూర్ణ ఆరోగ్యం పొందుకోవచ్చునని సూపర్ వైజర్ జహంగీర్ సుల్తానా బేగం అన్నారు. సోమవారం మండల పరిధి పొడగట్లపల్లి లక్ష్మీపాలెం అంగన్వాడీ కార్యకర్త ఆధ్వర్యంలో నిర్వహించిన పోషన్ మహా కార్యక్రమంలో సూపర్ వైజర్ పాల్గొన్నారు. ఈసందర్భంగా సూపర్ మాట్లాడుతూ గర్భిణీ బాలింతలు చిన్నారులు పోషకాహారం తీసుకొన్నట్లయితే పరిపూర్ణ ఆరోగ్యం పొందవచ్చునని తెలియజేసారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం మన "అంగన్వాడీ- మన బాధ్యత "అనే నినాదంతో పోషన్ మహా వేడుకలు నిర్వహించడం జరుగుతుందన్నారు. గర్భిణీ బాలింతలు ఆరు నెలల నుండి మూడు సంవత్సరాల లోపు చిన్నారుల తల్లులు తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు అందించే ఆహార పదార్థాలు తీసుకోవాలని సూచించారు. తక్కువ ఖర్చుతో లభించే అధిక పోషకాలు ప్రోటీన్లు కలిగిన ఆహారపదార్థాలు ప్రదర్శించి అవగాహన కలిగించడం మూలంగా ఎక్కువ శాతం అలవర్చుకోవటం జరుగుతుందన్నారు. చిరుధాన్యాలు, పప్పులు, ఆకు కూరలు, కూరగాయలు, పండ్లు వైవిధ్యం గా తీసుకోవాలని దీంతో పాటు సీజనల్ ఫ్రూట్స్ తీసుకోవటం మూలంగా శరీరానికి అవసరమైన పోషకాలు అందుతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయా గర్భిణీ బాలింతలు, అధికసంఖ్యలో చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.

పొడగట్లపల్లి పార్టీ ప్రెసిడెంట్ గంధం అన్నవరంని

# పరామర్శించిన జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి



**రావులపాలెం, సెప్టెంబర్ 21, విశ్వం వాయిస్ న్యూస్ :** రావులపాలెం మండలంఈతకోట వద్ద యాక్సిడెంట్ అయ్యి తలకు గాయం అవడంతో స్థానిక రికవర్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న రావులపాలెం మండలం పొడగట్లపల్లి గ్రామ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గంధం అన్నవరం ని హాస్పిటల్ కి వెళ్లి పరామర్శించిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి.

అమలాపురంలో 82 మంది లబ్ధిదారులకు

# రూ.67 లక్షల సీఎంఆర్ఎఫ్ సహాయం

## నియోజకవర్గంలో ఇప్పటివరకు రూ.8 కోట్ల సీఎంఆర్ఎఫ్ నిధుల పంపిణీ
## పేదల ఆరోగ్యానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కొండంత అండ : ఎమ్మెల్యే ఆనందరావు

**అమలాపురం, సెప్టెంబర్ 21, విశ్వం వాయిస్ న్యూస్ :** అమలాపురం నియోజకవర్గ పరిధిలో ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన చెక్కులను సోమవారం హౌసింగ్ బోర్డు కాలనీలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆనందరావు మాట్లాడుతూ అమలాపురం నియోజకవర్గంలో 82 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ.67 లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసినట్లు తెలిపారు. నియోజకవర్గంలో ఇప్పటివరకు దాదాపు రూ.8 కోట్ల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను బాధితులకు అందించినట్లు పేర్కొన్నారు. అత్యవసర వైద్య ఖర్చులతో ఇబ్బందులు పడుతున్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి కొండంత అండగా నిలుస్తోందని అన్నారు. పేదల ఆరోగ్యం, సంక్షేమంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ ఒకవైపు నియోజకవర్గ అభివృద్ధికి బాటలు వేస్తూనే, మరోవైపు ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కుటుంబాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అండగా నిలుస్తున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో పేదరికం, అనారోగ్యం కారణంగా ఏ ఒక్క



కుటుంబం కూడా కుంగిపోకూడదనే లక్ష్యంతో ముఖ్యమంత్రి సంక్షేమ పాలన సాగిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

సత్యమేవ జయతే తిరుమల లడ్డు అసత్య ప్రచారంలో భాగంగా

# కూటమి ప్రభుత్వం భక్తులకు క్షమాపణ చెప్పాలి



**రావులపాలెం, సెప్టెంబర్ 21, విశ్వం వాయిస్ న్యూస్ :** తిరుమల లడ్డూలో జంతువుల కొవ్వు కలిసిందంటూ అసత్య ప్రచారం చేసి కోట్లాది మంది హిందూ భక్తుల మనోభావాలను దెబ్బతీశారు. సీబీఐ దర్యాప్తు వాస్తవాలను వెల్లడించిన నేపథ్యంలో చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ప్రజలకు క్షమాపణ చెప్పాలి. తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామివారి మహాప్రసాదమైన లడ్డూలో జంతువుల కొవ్వు కలిసిందంటూ 2024లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేసిన ఆరోపణలు దేశవ్యాప్తంగా, ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది భక్తుల్లో తీవ్ర ఆందోళనకు కారణమయ్యాయని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి స్పష్టం చేశారు. అయితే సీబీఐ ఆధ్వర్యంలోని ప్రత్యేక దర్యాప్తు బృందం దాఖలు చేసిన ఛార్జ్‌షీట్‌లో లడ్డూ తయారీకి ఉపయోగించిన నెయ్యిలో బీఫ్ టాలో లేదా లార్డ్ ఉన్నట్లు తేలలేదని వెల్లడైన నేపథ్యంలో, అప్పట్లో చేసిన జంతువుల కొవ్వు ఆరోపణలపై చంద్రబాబు నాయుడు ప్రజలకు, ముఖ్యంగా శ్రీవారి భక్తులకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందని జగ్గిరెడ్డి పేర్కొన్నారు. అదే సమయంలో నెయ్యి పేరుతో వెజిటబుల్ ఆయిల్స్, రసాయన పదార్థాలతో కల్తీ జరిగినట్లు దర్యాప్తు వివరాలు వెల్లడించాయి. ముఖ్యమంత్రి పదవిలో ఉన్న వ్యక్తి ఏ మాట మాట్లాడినా ప్రజలు, భక్తులు ఎంతో ప్రాముఖ్యతతో తీసుకుంటారని, అలాంటి బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న వ్యక్తి చేసిన ఆరోపణలు తిరుమల శ్రీవారి ఆలయ ప్రతిష్ఠపై ప్రపంచవ్యాప్తంగా ప్రభావం చూపుతాయని, రాజకీయ ప్రత్యర్థులను ఎదుర్కొనే క్రమంలో తిరుమల వంటి అత్యంత పవిత్రమైన క్షేత్రాన్ని రాజకీయ వివాదాల్లోకి లాగడం సరైన పద్ధతి కాదని, అప్పట్లో చేసిన ఆరోపణల కారణంగా శాకాహారులైన భక్తులు కూడా తీవ్ర మనోవేదనకు గురయ్యారని తెలిపారు. "నిజం గడప దాటేలోపే అబద్ధం ఊరంతా చుట్టివస్తుంది" అన్న సామెతను గుర్తు చేస్తూ, తప్పుడు ప్రచారం ద్వారా ప్రజల్లో అనుమానాలు, భయాందోళనలు సృష్టించకుండా ఇప్పటికైనా వాస్తవాలను ప్రజలకు వివరించాలని డిమాండ్ చేసింది. సీబీఐ దర్యాప్తు వెలుగులోకి వచ్చిన వాస్తవాల నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన గత వ్యాఖ్యలపై వివరణ ఇవ్వాలని, భక్తుల మనోభావాలను గౌరవిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని జగ్గిరెడ్డి అన్నారు.

# అవగాహనతోనే అగ్ని ప్రమాద తీవ్రతను తగ్గించవచ్చు




**రామచంద్రపురం, సెప్టెంబర్ 21, విశ్వం వాయిస్ న్యూస్ :** అగ్ని ప్రమాదాల పట్ల అవగాహన కలిగి ఉండటం ద్వారా ప్రమాద తీవ్రతను, ప్రాణ మరియు ఆస్తి నష్టాన్ని సాధ్యమైనంత వరకు తగ్గించవచ్చని రామచంద్రపురం అగ్నిమాపక శాఖ అధికారి కే. వెంకటరెడ్డి తెలిపారు. స్థానిక భాష్యం పాఠశాలలో విద్యార్థులకు అగ్ని ప్రమాదాల నివారణ, ప్రమాద సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అగ్నిమాపక శాఖ అధికారి కే. వెంకటరెడ్డి విద్యార్థులకు అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు ఆందోళనకు గురికాకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. గ్యాస్ సిలిండర్‌కు మంటలు అంటుకున్న సందర్భంలో వాటిని ఎలా అదుపు చేయాలో ఆయన ప్రత్యక్షంగా ప్రదర్శించి చూపించారు. అనంతరం విద్యార్థులతో ఫైర్ ఎక్స్‌టింగ్విషర్‌ను ఉపయోగించి మంటలను ఎలా అదుపు చేయాలో ప్రాక్టికల్‌గా చేయించారు. అగ్నిమాపక శాఖ కానిస్టేబుల్ ఐ.వీ. సుబ్రహ్మణ్యం విద్యార్థులకు ప్రాథమిక రక్షణ చర్యలు, రెస్క్యూ పద్ధతులపై అవగాహన కల్పించారు. ప్రమాదం జరిగినప్పుడు తమను తాము సురక్షితంగా కాపాడుకోవడంతో పాటు, అవసరమైన సందర్భాల్లో ఇతరులను ఎలా సురక్షితంగా బయటకు తీసుకురావాలి, రెస్క్యూ బృందంగా ఎలా పనిచేయాలి అనే అంశాలను వివరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ పి. భాస్కరరావు మాట్లాడుతూ, అగ్ని ప్రమాదాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకోవాలని అన్నారు. ముందస్తు జాగ్రత్తలు, సరైన సమయంలో తీసుకునే చర్యల ద్వారా ప్రాణనష్టం, ఆస్తి నష్టాన్ని గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. విద్యార్థులు ఈ కార్యక్రమంలో ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఫైర్ ఎక్స్‌టింగ్విషర్‌ను ఎలా ఉపయోగించాలి, మంటలను ఎలా అదుపు చేయాలి అనే విషయాలను ఆసక్తిగా తెలుసుకున్నారు. పలువురు విద్యార్థులు స్వయంగా ఫైర్ ఎక్స్‌టింగ్విషర్‌ను ఉపయోగించి ప్రదర్శనలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాష్యం పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు సిబ్బంది పాల్గొన్నారు. అగ్ని ప్రమాదాల సమయంలో అప్రమత్తంగా వ్యవహరించడం, భద్రతా చర్యలను పాటించడం వంటి అంశాలపై విద్యార్థుల్లో ఈ కార్యక్రమం ద్వారా మంచి అవగాహన ఏర్పడింది.

అంతరాష్ట్ర కరాటే పోటీల్లో

# ప్రథమస్థానంలో శ్రీ వాగ్దేవి పాఠశాల



**అమలాపురం, సెప్టెంబర్ 21, విశ్వం వాయిస్ న్యూస్ :** యానాంలో గత ఆదివారం నిర్వహించిన మొదటి అంతరాష్ట్ర ఓపెన్ కరాటే, టైక్వాస్ట్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో స్థానిక శ్రీ వాగ్దేవి పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. వివిధ విభాగాల్లో పోటీపడిన విద్యార్థులు 15 బంగారు పతకాలు, 5 రజత పతకాలు, 15 కాంస్య పతకాలు సాధించారు. మొత్తం 35 పతకాలను సాధించి శ్రీ వాగ్దేవి పాఠశాలను అంతరాష్ట్ర పోటీల్లో ప్రథమస్థానంలో నిలిపారు. ఈ సందర్భంగా పాఠశాల తరఫున ట్రోఫీని కైవసం చేసుకున్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. శ్రీరామచంద్రమూర్తి మాట్లాడుతూ పోటీల్లో పాల్గొన్న ప్రతి విద్యార్థి పతకం సాధించడం ఆనందంగా ఉందన్నారు. విద్యార్థులకు సమర్థవంతమైన శిక్షణ అందించి ఈ విజయానికి కృషి చేసిన కరాటే కోచ్ దేశంశెట్టి సాయిబాబును ప్రత్యేకంగా అభినందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వి.సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ విద్యార్థులు వ్యక్తిగత ప్రతిభను చాటుకోవడంతో పాటు పాఠశాలకు కూడా మంచి గుర్తింపు తీసుకువచ్చారని అన్నారు. పాఠశాల డైరెక్టర్ వరసా భరత్ విద్యార్థులను అభినందించారు. ఈ విజయానికి కృషి చేసిన కరాటే కోచ్ దేశంశెట్టి సాయిబాబు, పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించారు.

ద్రాక్షారామం ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంపై

# ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి: పిల్లి సూర్యప్రకాష్ డిమాండ్

**ద్రాక్షారామ, సెప్టెంబర్ 21, విశ్వం వాయిస్ న్యూస్ :** ద్రాక్షారామం శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయాన్ని దేవాదాయ శాఖ పరిధిలోకి తీసుకునే విషయంలో ప్రభుత్వం తక్షణమే స్పష్టత ఇవ్వాలని రామచంద్రపురం నియోజకవర్గ ఇన్‌చార్జ్ పిల్లి సూర్యప్రకాష్ డిమాండ్ చేశారు. ఆలయానికి ఎంత ఆదాయం వస్తోంది, ఇప్పటివరకు నిర్వహణ ఎలా సాగిందనే పూర్తి వివరాలను ప్రజల ముందుంచాలని కోరారు. వైసీపీ హయాంలో 2022లోనే ఆలయాన్ని దేవాదాయ శాఖకు అప్పగించే ప్రక్రియకు సంబంధించి ప్రొసీడింగ్ జారీ అయిందని, ఇది జీవో కాదని దేవాదాయ శాఖ కమిషనర్ కార్యాలయం ద్వారా వచ్చిన ప్రొసీడింగ్ మాత్రమేనని స్పష్టం చేశారు. అదే సమయంలో కోనసీమ జిల్లాలో సుమారు 65 దేవాలయాలకు ధూప దీప నైవేద్య పథకానికి సంబంధించి కూడా ప్రొసీడింగ్స్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఆదాయం లేని చిన్న దేవాలయాల్లో నిత్య పూజలు ఆగకుండా ఉండేందుకే ఈ పథకాన్ని ఉద్దేశించారని వివరించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్ రాజశేఖర రెడ్డి హయాంలో ప్రారంభమైన ఈ ధూప దీప నైవేద్య పథకాన్ని ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వాలు కూడా కొనసాగించాయని, 2024లో అప్పటి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి దీని ఆర్థిక సహాయాన్ని రూ. 5 వేల నుంచి రూ. 10 వేలకు పెంచారని గుర్తుచేశారు. ఆలయాన్ని దేవాదాయ శాఖ పరిధిలోకి మార్చే ప్రక్రియ వేరు, ధూప దీప నైవేద్య పథకం వేరని, ఈ రెండింటిని కలిపి ప్రజల్లో



తప్పుడు ప్రచారం చేయడం తగదని హితవు పలికారు. భక్తుల మనోభావాలను దెబ్బతీయకుండా, ఆలయానికి సంబంధించిన వాస్తవాలను ప్రభుత్వం పారదర్శకంగా బయటపెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పెమ్మిరెడ్డి మురళి, తెలగని సూర్యప్రకాష్‌తో పాటు పలువురు నాయకులు మాట్లాడి, పాల్గొనడం జరిగింది.

# జనసేనలోకి ప్రత్తిపాడు మాజీ ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు

## కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించిన పవన్ కళ్యాణ్

## పెద్దాపురం, ప్రత్తిపాడు, జగ్గంపేట నియోజకవర్గాల నుంచి వైసీపీ నేతలు భారీగా జనసేనలో చేరికలు



**కాకినాడ, సెప్టెంబర్ 21, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా, ప్రత్తిపాడు నియోజకవర్గానికి చెందిన మాజీ శాసన సభ్యులు, వైసీపీ నేత వరుపుల సుబ్బారావు జనసేన పార్టీలో చేరారు. సోమవారం సాయంత్రం పిఠాపురంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ సమక్షంలో ఆయన జనసేనలో చేరారు. పెద్దాపురం మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్, వైసీపీకి చెందిన నాయకుడు శ్రీ నెక్కంటి సాయి ప్రసాద్, సామర్లకోట మాజీ మున్సిపల్ ఛైర్మన్ శ్రీమతి గంగిరెడ్డి అరుణ, రెండు మున్సిపాలిటీల పరిధిలోని మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు, ప్రత్తిపాడు, పెద్దాపురం, జగ్గంపేట నియోజకవర్గాలకు చెందిన పలువురు వైసీపీ నాయకులు జనసేనలో చేరిన వారిలో ఉన్నారు. అందరికీ పార్టీ కండువాలు కప్పి పవన్ కళ్యాణ్ సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆకాంక్షించారు. కాకినాడ పార్లమెంటు సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ, డీసీసీబీ ఛైర్మన్ తుమ్మల రామస్వామి ఆధ్వర్యంలో వీరంతా జనసేన పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, మాజీ శాసన సభ్యులు పెండెం దొరబాబు, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ కళ్యాణం శివశ్రీనివాస్, రాష్ట్ర నీటి పారుదల అభివృద్ధి సహకార సంస్థ ఛైర్మన్ వేగుళ్ల లీలాకృష్ణ, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ ఛైర్మన్ తోట సుధీర్, కౌడా ఛైర్మన్ తలాటం సత్య, పిఠాపురం ఫైవ్ మెన్ కమిటీ సభ్యులు ఓదూరి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# పవన్ కల్యాణ్‌కు ఘన స్వాగతం



**రాజమహేంద్రవరం, సెప్టెంబర్ 21, విశ్వం వాయిస్ న్యూస్ :** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సోమవారం రాజమండ్రి విమానాశ్రయానికి చేరుకున్నారు. రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, రాజానగరం శాసన సభ్యులు బత్తుల బలరామకృష్ణ, పార్టీ రాజమండ్రి నగర అధ్యక్షులు వై. శ్రీనివాస్, రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి, తదితరులు ఘన స్వాగతం పలికారు. పవన్ కల్యాణ్ అక్కడి నుంచి నేరుగా పిఠాపురం నియోజకవర్గంలోని ఫకృద్దీన్‌పాలెంకు బయలుదేరి వెళ్లారు. అక్కడ సుందరీకరణ పనులు పూర్తయిన మైసమ్మ చెరువును ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురానున్నారు.పిఠాపురం నియోజకవర్గంలో రెండు రోజులపాటు పర్యటిస్తున్న పవన్ కళ్యాణ్ పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్నారు.

## రూ.270 కోట్లతో

# రామచంద్రపురం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసాం

## అధికారుల సమీక్షలో కార్మిక శాఖా మంత్రి సుభాష్



**కాజులూరు, సెప్టెంబర్ 21, విశ్వం వాయిస్ న్యూస్ :** రామచంద్రపురం నియోజకవర్గాన్ని అన్ని విధాలా ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. కాజులూరులో అధికారులు, కూటమి పార్టీ నాయకులతో మంత్రి సుభాష్ సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని ప్రతి గ్రామంలో పూర్తయిన అభివృద్ధి పనులు, ప్రస్తుతం జరుగుతున్న పనులు, భవిష్యత్తులో చేపట్టాల్సిన కార్యక్రమాలు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై మంత్రి సుభాష్ సమీక్షించారు. ప్రజల నుంచి వచ్చిన సమస్యలను సంబంధిత శాఖాధికారుల దృష్టికి తీసుకెళ్లి కొన్నింటిని సమావేశంలోనే పరిష్కరించగా, మిగిలిన సమస్యలపై పూర్తి స్థాయి నివేదికలు సిద్ధం చేసి వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ రామచంద్రపురం నియోజకవర్గంలో ఇప్పటివరకు సుమారు రూ.270 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. ప్రభుత్వ నిధులతో పాటు సీఎస్ఆర్ నిధులను సమీకరించి మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని పేర్కొన్నారు. రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి సదుపాయాలు, పారిశుధ్య నిర్వహణ వంటి మౌలిక వసతుల కల్పనకు కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి పేర్కొన్నారు. అభివృద్ధి ఒక నిరంతర ప్రక్రియ అని, ప్రతి గ్రామం అభివృద్ధి చెందే వరకు తమ కృషి కొనసాగుతుందని స్పష్టం చేశారు. అదేవిధంగా సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ద్వారా విద్య, వైద్యం, ఉపాధి, మహిళా సాధికారత, దివ్యాంగుల సంక్షేమం వంటి రంగాల్లో విస్తృత స్థాయిలో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో వేగంగా ముందుకు సాగుతోందని మంత్రి సుభాష్ అన్నారు. అభివృద్ధి, సంక్షేమానికి సమాన ప్రాధాన్యత ఇస్తూ కూటమి ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన అందిస్తోందని తెలిపారు. అమరావతి నిర్మాణాన్ని ప్రతిష్ఠాత్మకంగా ముందుకు తీసుకెళ్తున్నామని పేర్కొన్నారు. పెన్షన్ల కోసం అధిక సంఖ్యలో దరఖాస్తులు అందుతున్నాయని, పరిశీలన పూర్తయిన వెంటనే అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్లు మంజూరు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. అలాగే అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేసే ప్రక్రియను వేగవంతం చేస్తున్నామని వెల్లడించారు. రామచంద్రపురం నియోజకవర్గాన్ని అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో రాష్ట్రానికి ఆదర్శంగా నిలిచేలా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని మంత్రి వాసంశెట్టి సుభాష్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ జి రవీంద్రనాథ్ ఠాగూర్, ఎంపీడీవో జె. రాంబాబు, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, జనసేన ఇన్‌చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, మండల టిడిపి అధ్యక్షులు చవ్వాకుల నారాయణమూర్తి, జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి వనుం వీరబ్రహ్మం, జనసేన మండలాధ్యక్షులు బొండా వెంకన్న, అన్యం శ్రీరామచంద్రమూర్తి, సొసైటీ అధ్యక్షులు బోండా వెంకట నరసింహనాయుడు, యాళ్ల వెంకటరమణ, వెలుగుబంట్ల శ్రీరామచంద్రమూర్తి, సలాది నానాజీ, పాలు శాఖల అధికారులు, కూటమి పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రామచంద్రరావు పేటలో

# ఘనంగా ముగిసిన గణపతి నవరాత్రులు

## వాసంశెట్టి గంగాధర్‌రావు ఆధ్వర్యంలో అన్నదానం

## 150 మందికి గొడుగులు పంపిణీ



**రాజమహేంద్రవరం, సెప్టెంబర్ 21, విశ్వం వాయిస్ న్యూస్ :** స్థానిక రామచంద్రరావు పేట మూడో వీధిలో మన వీధి- మన వినాయకుడు నినాదంతో గణపతి నవరాత్రి మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ గణపతి నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, మాజీ కార్పొరేటర్ వాసంశెట్టి గంగాధరరావు ఆధ్వర్యంలో ఆదివారం భక్తులకు అన్న సమారాధన కార్యక్రమం జరిగింది. ముందుగా ఆ గణనాధుడికి ఇష్టమైన వంటకాలతో మహా నైవేద్యం సమర్పించిన అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గంగాధర్ రావు మాట్లాడుతూ మన వీధి - మన వినాయకుడు పేరుతో ఈ ఏడాది గణపతి నవరాత్రులు నిర్వహించామని, ప్రతిరోజు ఉదయం సాయంత్రం ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరిగాయని తెలిపారు. అందరికీ ఆదిదేవుడు ఆ వినాయకుడు ఆశీస్సులు ప్రజలందరి పైన ఉండాలని, అందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో తులతూగాలని ఆకాంక్షించారు. అనంతరం 150 మందికి గొడుగులు పంపిణీ చేశారు. వాతావరణం భిన్నంగా అటు వర్షం. ఇటు ఎండ ఉండడంతో అందరికీ ఉపయోగకరంగా ఉండాలనే ఉద్దేశంతో ఈ గొడుగులు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించామని వాసంశెట్టి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు మల్లిడి సత్యనారాయణ రెడ్డి, పట్టికూటి కృష్ణవేణి, దేవిక, బిల్డర్ చిన్న, రేగుళ్ళ నాని, అనురాధ, శంకర్, సూర్య కుమారి, స్థానిక పెద్దలు మెండు రాంబాబు, గోపికృష్ణ, అడ్వకేట్ వెంకటేష్, ఆనంద్, రాజమండ్రి ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు, క్వారీ లారీ యూనియన్ నాయకులు, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

# పార్కుల సుందరీకరణపై ప్రత్యేక దృష్టి : కమిషనర్ రాహుల్ మీనా



**రాజమహేంద్రవరం, సెప్టెంబర్ 21, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రజలకు ఆరోగ్యంతో పాటు ఆహ్లాదాన్ని అందించేలా అర్బన్ పరిధిలోని పార్కులను నగరపాలక సంస్థ సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నట్లు కమిషనర్ రాహుల్ మీనా తెలిపారు. సోమవారం ఉదయం ఇంజనీరింగ్ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించారు. గాంధీపురంలోని స్పోర్ట్స్ పార్క్ లో రూ. 34.83 లక్షలు., సుబ్బారావుపేట పార్కులో రూ.10.23 లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగర అభివృద్ధిలో భాగంగా దశల వారీగా పార్కులను అభివృద్ధి చేస్తూ, పిల్లలు, యువత, మహిళలు, వృద్ధులు ఇలా అన్ని వయసుల వారీగా ఉపయోగపడేలా వసతులను కల్పిస్తున్నట్లు తెలిపారు. సాధారణ పార్కులకు భిన్నంగా సందర్శకులకు ఆహ్లాదంతో పాటు చిన్నారులకు ఆట పరికరాలు, పెద్దలకు యోగా, ధ్యానం, వ్యాయామం చేసుకునేందుకు అనువైన వాతావరణాన్ని కల్పిస్తున్నట్లు వెల్లడించారు. వేగంగా విస్తరిస్తున్న నగర జీవనశైలిలో ప్రజల ఆరోగ్యంపై దృష్టి పెట్టేందుకు ఇటువంటి పార్కులు ఉపయోగపడతాయన్నారు. పర్యటనలో ఎస్ఈ రీటా, ఈఈ మాధవి, ఏఈ సత్యనారాయణ, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## భవిష్యత్ కార్యాచరణకు

# పద్మశాలి ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ సమావేశం



**రాజమహేంద్రవరం, సెప్టెంబర్ 21, విశ్వం వాయిస్ న్యూస్ :** స్థానిక తుమ్మలోవలో ఉన్న శ్రీ భద్రావతి సమేత శ్రీ భవనా ఋషి ఆలయ ప్రాంగణం లో పద్మశాలి ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది.అసోసియేషన్ తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షులు నీలం వీర వెంకట సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా పద్మశాలి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏపి అధ్యక్షులు జి.వి.ఎస్.రామకృష్ణ, చంద్ర మౌళి, కె.శ్రీనివాసరావు, కె. వి.రమణమూర్తి, డా.ఎం.రామ కోటేశ్వరరావు, డా.కె.సత్య నారాయణ, మెహర్ స్వరన్, పి.శ్రీనివాస్, ఎల్.విఠల్, ఎన్.సూర్య నారాయణ, బి.రాములు, వై.తిరుమలరావు, ఎస్.అప్పారావు, ఎన్.మార్కండేయులు, జి.అనిల్, మహిళా సంఘం సభ్యులు ఎస్.పద్మ రమణ, పి.లీలా కుమారి, ఎన్.శిరీష,వి. రాజా రాజేశ్వరీ, వై.ధన లక్ష్మీ పాల్గొన్నారు.సంఘం స్థాపించి 5 ఏళ్ళు గడిచిందని,ఈ సమయములో సంఘ అభివృధి, భవిష్యత్ కార్యక్రమాలపై చర్చించారు. ఈ సందర్భంగా సి.టి.ఆర్.ఐ. ఉద్యోగి ఏన్.సూర్య నారాయణని సత్కరించారు.ఎస్.శ్రీనివాస్ వందన సమర్పణ చేశారు.

# నందివాడ వారి వీధిలో భక్తి శ్రద్ధలతో గణనాధునికి నిత్య పూజలు



**రాజమహేంద్రవరం, సెప్టెంబర్ 21, విశ్వం వాయిస్ న్యూస్ :** స్థానిక 23 వ డివిజన్లో ఉన్న నందివాడ వారి వీధిలో శ్రీ వజ్ర గణపతి ఆలయ మందిరం వారి శ్రీ లక్ష్మీ గణపతి నవరాత్రి మహోత్సవాలలో భాగంగా నిత్య పూజా కార్యక్రమాలు జరిగాయి. శ్రీ సాయి గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ ఉత్సవాలలో పచ్చిపులుసు సుబ్బారావు, కామాక్షి, సోమిశెట్టి భీమేశ్వరరావు, అన్నపూర్ణ దంపతులచే పూజా కార్యక్రమాలు జరిగాయి.పురోహితులు బోడెం రవి కుమార్ పూజ కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు.నవరాత్రులు సందర్భంగా ప్రతిరోజు రాత్రి స్వామి వారికి ఏకాదశ హారతులు ఇస్తున్నారు.ఈ కార్యక్రమంలో చందా సత్రం మాజీ చైర్మన్, మాజీ కార్పొరేటర్ వాకచర్ల కృష్ణ, పేరూరి మహేంద్రనాథ్,పొత్తూరి యతిరాజ్ సంపత్ కుమార్,సరిదే ధన వెంకటేశ్వరరావు, కనమర్లపూడి చంద్రకాంత్, మారడుగుల సుబ్బయ్య, వానపల్లి మురళీకృష్ణ, నంబూరి కృష్ణ చైతన్య, సోమిశెట్టి భీమేశ్వరరావు, జ్యోతి రామ్ విఠల్ మోరే, వాకచర్ల భరత్ ఫ్రెండ్స్ సర్కిల్ హాజరయ్యారు.

## అర్బన్ హెల్త్ సెంటర్ల సేవలను

# మరింత మెరుగుపరచాలి

**ప్రజల్లో పెరిగిన నమ్మకాన్ని నిలబెట్టుకోవాలి..**
**ఆరోగ్య సేవల్లో మరింత మెరుగైన ర్యాంకు సాధించాలి : ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**



**రాజమహేంద్రవరం, సెప్టెంబర్ 21, విశ్వం వాయిస్ న్యూస్ :** అర్బన్ హెల్త్ సెంటర్ల ద్వారా ప్రజలకు అందుతున్న వైద్య సేవలను మరింత మెరుగుపరచి, ప్రజల్లో ప్రభుత్వ వైద్య వ్యవస్థపై ఉన్న నమ్మకాన్ని మరింత పెంచాలని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ సూచించారు. తిలక్ రోడ్డులోని తన కార్యాలయం వద్ద అర్బన్ హెల్త్ సెంటర్ల చైర్మన్లు, ఏఎన్ఎంలు, నర్సులు, ఆశా వర్కర్లు, వైద్య సిబ్బందితో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రజలకు నాణ్యమైన వైద్యం అందుబాటులో ఉండటం సమాజ అభివృద్ధికి ఎంతో కీలకమన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సమయంలో ప్రభుత్వ ఆసుపత్రికి రోజుకు సుమారు 400 మంది ఓపీకి వచ్చేవారని, ప్రస్తుతం సిబ్బంది, వైద్యుల సమష్టి కృషితో రోజుకు 2,000 నుంచి 2,200 వరకు ఓపీ వస్తోందన్నారు. అర్బన్ హెల్త్ సెంటర్లలో గతంలో రోజుకు 15-20 మంది వరకు మాత్రమే ఓపీ ఉండేదని, ప్రస్తుతం కొన్ని కేంద్రాల్లో 60, 80, 100 వరకు ఓపీ నమోదవుతోందని తెలిపారు. ఉచిత ల్యాబ్ పరీక్షలు, మందులు, వ్యాక్సినేషన్, ప్రాథమిక వైద్య పరీక్షలు అందుబాటులో ఉండటంతో ప్రజల్లో నమ్మకం పెరిగిందన్నారు. రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రి రాష్ట్ర స్థాయిలో నాలుగో ర్యాంకులో ఉండటం సంతోషకరమైన విషయమన్నారు. వైద్యులు, నర్సులు, పారామెడికల్, ఇతర సిబ్బంది సమష్టి కృషి వల్లే ఈ స్థాయి సాధ్యమైందని ప్రశంసించారు. ఆసుపత్రిలో ప్రతి 15 రోజులకు ఒకసారి సమీక్ష నిర్వహిస్తూ సిబ్బంది సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. అర్బన్ హెల్త్ సెంటర్ల పనితీరులో తదుపరి ర్యాంకింగ్స్‌లో మరింత మెరుగైన స్థానం సాధించేలా అందరూ సమష్టిగా పనిచేయాలని కోరారు. సమయపాలన, ల్యాబ్ పరీక్షలు, ఉచిత మందుల పంపిణీ, రోగుల పట్ల సిబ్బంది వ్యవహారశైలి వంటి అంశాలు ప్రజల సంతృప్తిపై ప్రభావం చూపుతాయని తెలిపారు. ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన పెంచాల్సిన అవసరం ఉందని, ముఖ్యంగా జీవనశైలి కారణంగా వచ్చే బీపీ, షుగర్, ఊబకాయం వంటి అసంక్రమిత వ్యాధుల నియంత్రణకు ఆహారపు అలవాట్లు, వ్యాయామం, శారీరక చురుకుదనం ఎంతో అవసరమని చెప్పారు. ప్రభుత్వ వైద్య వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు అవసరమైన మౌలిక వసతులు, సిబ్బంది సమస్యల పరిష్కారానికి తన వంతు సహకారం అందిస్తానన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఎక్స్‌రే, సీటీ స్కాన్, ఎంఆర్ఐ వంటి వైద్య పరీక్షలు అందుబాటులోకి రావడం వల్ల గతంలో ఉన్న ఇబ్బందులు తగ్గాయని ఎమ్మెల్యే వాసు తెలిపారు. ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యంగా వైద్య సిబ్బంది పనిచేయాలని కోరారు. అర్బన్ హెల్త్ సెంటర్ల పనితీరును మరింత మెరుగుపరిచి, రాబోయే ర్యాంకింగ్స్‌లో మంచి స్థానం సాధించేలా ప్రతి ఒక్కరూ బాధ్యతతో పనిచేయాలని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ కోరారు. డీఎంహెచ్ఓ కోమలి మాట్లాడుతూ అసంక్రమిత వ్యాధుల నియంత్రణకు జీవనశైలి మార్పులు అత్యంత కీలకమన్నారు. జంక్‌ఫుడ్‌కు దూరంగా ఉండటం, సమతుల్య ఆహారం తీసుకోవడం, ఎక్కువసేపు కూర్చోకుండా మధ్య మధ్యలో శారీరకంగా కదలడం వంటి అలవాట్లపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. అర్బన్ హెల్త్ సెంటర్ల పరిధిలోని ప్రజలను ఆరోగ్యంగా ఉంచేందుకు వైద్య సిబ్బంది సమష్టిగా పనిచేయాలని సూచించారు.

# స్థానిక ఎన్నికల్లో 2024 ఫలితాలు పునరావృతం చేస్తాం

**రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు పివిఎన్ మాధవ్**



**రాజమహేంద్రవరం, సెప్టెంబర్ 21, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన సంద ర్భంగా దేశవ్యాప్తంగా సేవా సంకల్ప అభియాన్ కార్యక్రమం చేపట్టామని, ప్రభుత్వ పథకాలను వీధి నాటకాల ద్వారా ప్రజల్లోకి మరింత బలంగా తీసుకువెళ్తామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.ఎన్.మాధవ్ చెప్పారుసేవా సంకల్ప అభియాన్ సందర్భంగా యువమోర్చా ఆధ్వర్యంలో.సోమవారం స్థానిక బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని మాధవ్, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, ఏంపీ దగ్గుబాటి పురందేశ్వరి ప్రారంభించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో కూటమి సమన్వయంతో ముందుకు వెళుతుందని, పార్లమెంటు స్థాయిలో చర్చలు జరుగుతున్నాయని,2024లో ప్రజలు ఇచ్చిన తీర్పును మళ్ళీ పునరావృతం చేస్తామని చెప్పారు.తమ పార్టీ పరంగా కార్యకర్తలతో సమావేశాలు నిర్వహించుకుంటున్నామని, డబుల్ ఇంజన్ సర్కార్ ట్రిబుల్ ఇంజిన్ గ్రోత్ సాధించే దిశగా ముందుకు వెళ్తానని అన్నారు..రానున్న ఎన్నికలలో పార్టీ కార్యకర్తలకు సీట్లు ఇచ్చి వారిని గౌరవిస్తాం.ప్రతిపక్ష నేతకు క్లీన్ చిట్ వారి పత్రిక మాత్రమే ఇస్తుంది. తిరుమలలో కల్తీ నెయ్యి పై ఇప్పటిదాకా వైసీపీ సమాధానం చెప్పడం లేదు. నాణ్యతలేనినెయ్యి కానీ నెయ్యిని వాడినట్లుగా సిట్ చాలా స్పష్టంగా చెప్పింది.లడ్డూపవిత్రత కోసం భారతీయ జనతా పార్టీ రాజీలేని పోరాటం చేస్తోందన్నారు..గత ప్రభుత్వంలో పెద్ద ఎత్తున మద్యం కుంభకోణం జరిగినట్లు రుజువు అయ్యిందని,రానున్న రోజుల్లో పెద్ద చేపలు కూడా జైలుకు వెళ్లే పరిస్థితి ఉంటుందన్నారు.దుష్ట ప్రతిపక్షాన్ని ప్రజల సమక్షంలోనే ఎండగట్టాలని.కూటమి పాలనలో పారదర్శకంగా ఎన్నికల నిర్వహిస్తామని మాధవ్ చెప్పారు.గత ప్రభుత్వంలో నామినేషన్ పత్రాలు చించివేసిన పరిస్థితి చూసాం. ఇంటికి వెళ్లి దాడులు చేసిన పరిస్థితులు చూసాం.ఈసారి అటువంటి ఆగడాలు జరగనివ్వబోమని అన్నారు..యూపీఐ పేమెంట్ విషయంలో కేంద్రం ప్రతియేటా వేలకోట్లు ఖర్చు పెట్టింది.బ్రిక్స్ సంబంధించిన దౌత్యం లో అద్భుతమైన చర్చలు జరిగాయి.అక్కడ జరిగిన మంచిని గుర్తించకుండా అనవసరమైన విషయాలు పై కాంగ్రెస్ పార్టీ దృష్టి పెట్టిందని,అన్ని దేశాలు బ్రిక్స్ సదస్సులను, జరిగిన తీరును ఆహ్వానించాయన్నారు.మనం సాధించిన 7.8 జీడీపీని చూసి కాంగ్రెస్ పార్టీకి దిమ్మ తిరిగిపోయింది.వాటి ఫలితాలను చూసి కాంగ్రెస్ పార్టీ ఓర్వలేక పోతుందని,.అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని భారతీయ జనతా పార్టీ ముందుకు వెళుతుందన్నారు..ప్రతి పంచాయతీలోనూ ప్రతి మున్సిపాలిటీలోనూ బిజెపి భాగస్వామ్యం ఉంటుందని ఆయన చెప్పారు..పంచదార మిల్లులలో ఉత్పత్తి ఖర్చు ఎక్కువ అయింది. అందువల్ల పంచదార ధరలు పెరిగాయని,.మహారాష్ట్రలో కూడా పంచదార ధరలు ఎక్కువగా ఉన్నాయని, నియంత్రించే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు.సూపర్ ఎల్ ని నో కారణంగా ఉల్లిపాయ దిగుబడి బాగా తగ్గిందని, దీనివల్ల ఉల్లిపాయల ధరలు పెరిగాయన్నారు.సూపర్ ఎల్ ని నో అన్ని వ్యవస్థలకు సవాల్ విసురుతోందని మాధవ్ అన్నారు.

# హారిక సేవా కార్యక్రమాలకు ఎప్పుడూ నా మద్దతు

**సినీ నటుడు సుమన్ తల్వార్**



**రాజమహేంద్రవరం, సెప్టెంబర్ 21, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రజా సేవా కార్యక్రమాల్లో ముందుండే బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు హారిక నర్సిపల్లికి తన సంపూర్ణ మద్దతు ఎప్పుడూ ఉంటుందని ప్రముఖ సినీ నటుడు సుమన్ తల్వార్ తెలిపారు. సోమవారం రాజమహేంద్రవరంలోని హారిక నర్సిపల్లి నివాసానికి సుమన్ విచ్చేసి తేనీటి విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుమన్ మాట్లాడుతూ హారిక తనకు మంచి మిత్రురాలని, గత కొన్నేళ్లుగా ఆమె నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను దగ్గరగా చూస్తున్నానని తెలిపారు. ముఖ్యంగా కరోనా సమయంలో 'మోదీ కిట్లు' తయారు చేసి లంక గ్రామాలు, వలస కార్మికులకు ఆహార పదార్థాలతో పాటు అందించిన సేవలు అభినందనీయమన్నారు. బీసీ వర్గానికి చెందిన హారిక ప్రజా సేవలో ముందుండటం సంతోషకరమన్నారు. తాను ప్రస్తుతం ఏ రాజకీయ పార్టీలోనూ లేనని సుమన్ స్పష్టం చేశారు. అయితే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, దేశ ప్రగతి తనను ఆకట్టుకుంటున్నాయని తెలిపారు. ప్రపంచంలోని పలు దేశాల్లో నెలకొన్న పరిస్థితులతో పోలిస్తే భారత్‌లో శాంతిభద్రతలు, అభివృద్ధి దిశగా జరుగుతున్న పురోగతి ప్రశంసనీయంగా ఉందన్నారు. మోదీ జన్మదినం సందర్భంగా ఇటీవల నిర్వహించిన కార్యక్రమాల్లో తాను కూడా పాల్గొన్నట్లు చెప్పారు. సేవా సంకల్ప అభియాన్ ద్వారా కార్యకర్తలను సేవా కార్యక్రమాల వైపు నడిపించడం అభినందనీయమన్నారు. బీసీలకు వారి జనాభా ప్రాతిపదికన రాజకీయ ప్రాతినిధ్యం, అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని సుమన్ అభిప్రాయపడ్డారు. చిత్రాల విషయంలో సెన్సార్ బోర్డు తన బాధ్యతలను సమర్థంగా నిర్వర్తించాలని సూచించారు. అశ్లీల దృశ్యాలను తొలగించి కుటుంబ సమేతంగా చూసే విధంగా చిత్రాలకు అనుమతులు ఇవ్వాలన్నారు. దేవాలయాలకు వెళ్లే ప్రతి ఒక్కరూ ఆలయ పవిత్రతను గౌరవిస్తూ తగిన వస్త్రధారణ పాటించాలని సుమన్ సూచించారు. తనను ఆత్మీయంగా ఇంటికి ఆహ్వానించి సత్కరించిన హారిక నర్సిపల్లి, ఆమె కుటుంబ సభ్యులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ రెండో మండల అధ్యక్షురాలు అధికారి లక్ష్మి, పేరుచర్ల సూర్య, పైబోయిన సురేంద్ర, నిడమర్తి వెంకట్, యువమోర్చా నాయకులు గంగుమళ్ల గోవింద్, సుమన్ అభిమానులు, మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

### వరల్డ్ వైడ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో

# సీతానగరం బుడతడికి చోటు



**సీతానగరం, సెప్టెంబర్ 21, విశ్వం వాయిస్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం గ్రామానికి చెందిన ఐదేళ్ల అభిజయ్ 30 శ్లోకాలు, మంత్రాలను నాలుగు నిమిషాల 54 సెకండ్లలో పఠించి వరల్డ్ వైడ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు సంపాదించుకున్నాడు. గతంలో 197 దేశాల జెండాలను గుర్తించి కలామ్స్ ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ సొంతం చేసుకున్నాడు. స్థానిక ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ,కలెక్టర్ కీర్తి చేకూరి ఈ బాలుని అభినందించారు రఘుదేవపురంలో చదువుతున్నాడు.

# రాష్ట్ర విజిలెన్స్ కమిటీ ప్రత్యేక ఆహ్వానితునిగా గొట్టిముక్కల నియామకం



**రాజమహేంద్రవరం, సెప్టెంబర్ 21, విశ్వం వాయిస్ న్యూస్ :** రాష్ట్ర విజిలెన్స్ కమిటీ ప్రత్యేక ఆహ్వానితునిగా గొట్టిముక్కల అనంతరావును నియమించారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం మరియు పౌర సరఫరాల శాఖ సోమవారం జీవో ఎంఎస్ నం.12 జారీ చేసింది. వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, పౌర సరఫరాలు, ప్రజా పంపిణీ వ్యవస్థకు సంబంధించిన అంశాల్లో కమిటీ ప్రభుత్వానికి అవసరమైన సూచనలు, ప్రజల సమస్యలు మరియు ఫిర్యాదులను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లే విధంగా పనిచేయనుంది. ఈ సందర్భంగా అనంతరావు మాట్లాడుతూ, రాష్ట్ర స్థాయి విజిలెన్స్ కమిటీలో ప్రత్యేక ఆహ్వానితునిగా తనకు బాధ్యత అప్పగించిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా ప్రయోజనాలు, వినియోగదారుల హక్కుల పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ బాధ్యతలను నిబద్ధతతో నిర్వహిస్తానని తెలిపారు.

# రాజేంద్రనగర్‌లో స్వచ్ఛతా హీ సేవాలో కుడుపూడి





**రాజమహేంద్రవరం, సెప్టెంబర్ 21, విశ్వం వాయిస్ న్యూస్ :** రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'స్వచ్ఛతా హీ సేవా-2026' కార్యక్రమంలో భాగంగా నగరంలోని 3వ వార్డు రాజేంద్రనగర్ పరిధిలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు స్థానిక సచివాలయ సిబ్బందితో కలిసి పాల్గొని పరిసరాలను శుభ్రం చేశారు. ప్రజలు తమ ఇళ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు తడి, పొడి చెత్తను వేర్వేరుగా అందించాలని, చెత్తను బహిరంగ ప్రదేశాల్లో వేయకుండా పారిశుధ్య సిబ్బందికి సహకరించాలని ఆయన సూచించారు. స్వచ్ఛత అనేది కేవలం ప్రభుత్వ కార్యక్రమం మాత్రమే కాదని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా భావించి ప్రజల భాగస్వామ్యంతోనే పరిశుభ్రమైన నగరాన్ని నిర్మించాలనే సంకల్పంతో కూటమి ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమం అని తెలిపారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాల ద్వారా ప్రజల్లో పరిశుభ్రతపై మరింత అవగాహన పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సచివాలయ సిబ్బంది, పారిశుధ్య కార్మికులు, స్థానికులు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### గురజాడ ఆశయాలు

# నేటి తరానికి స్ఫూర్తిదాయకం

**కలెక్టరేట్‌లో 164వ గురజాడ జయంతి వేడుకలు**



**రాజమహేంద్రవరం, సెప్టెంబర్ 21, విశ్వం వాయిస్ న్యూస్ :** గురజాడ అప్పారావు 164వ జయంతి సందర్భంగా సోమవారం కలెక్టరేట్ పీజీఆర్ఎస్ హాలులో రాష్ట్ర ప్రభుత్వ అధికారిక జయంతి వేడుకలు నిర్వహించారు. గురజాడ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ మహా కవి, సంఘ సంస్కర్త గురజాడ అప్పారావు సాహిత్యం ద్వారా సామా జిక చైతన్యం, సంస్కరణలకు విశేష కృషి చేశారని తెలిపారు.కన్యాశుల్కం వంటి రచనల ద్వారా సామాజిక దురా చారాలను ప్రశ్నించారని, "దేశమంటే మట్టి కాదోయ్.. దేశమంటే మనుష లోయ్" అనే సందేశంతో మానవతా విలువలు, సమాజ సంక్షేమం, బాధ్య తకు ప్రాధాన్యం చాటారని పేర్కొన్నారు. యువత గురజాడ జీవితాన్ని, రచనలను స్ఫూర్తిగా తీసుకుని విద్య, సేవాభావం, సామాజిక బాధ్యతతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. అనపర్తి శాననసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ గురజాడ రచనలు సమాజంలో మార్పు, చైతన్యానికి దోహదపడ్డాయని, ఆయన ఆశయాలను నేటి తరాలు ఆచరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్ మాట్లాడుతూ సమాజంలోని లోపాలను ప్రశ్నించి, మార్పు కోసం తన కలాన్ని ఆయుధంగా మలిచిన గొప్ప సంఘ సంస్కర్త గురజాడ అని తెలిపారు. "సొంత లాభం కొంత మానుకు.. పొరుగు వానికి తోడుపడవోయ్" అనే సందేశం నేటికీ ప్రాసంగికమని, సమాజ హితం, మానవతా విలువలు, పరస్పర సహకారానికి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. గురజాడ ఆశయాలను యువత ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎస్. భాస్కర్ రెడ్డి, ఆర్డీవోలు ఆర్. శివరాముడు, కె.ఆనందరావు, డీఎస్పీ ఏ. శివప్రియ, ఇతర జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విశ్వం వాయిస్ | తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY
సువర్ణావకాశం
₹99/- లకే మీ ప్రకటన!
స్థానిక వ్యాపారాన్ని పదిమందికి పరిచయం చేయండి! అత్యంత తక్కువ ధరకే క్లాసిఫైడ్స్.
ఇల్లు అమ్మకాలు / అద్దెలు | వాహనాల అమ్మకం | ట్యూషన్ & & విద్య | ఉద్యోగ అవకాశాలు | సర్వీసు& రిపేర్లు | ఇతర ప్రకటనలు
ఎందుకు విశ్వం వాయిస్?
అత్యంత తక్కువ ధర (₹99 మాత్రమే)
కాకినాడ పరిధిలో విస్తృత ప్రచారం
సోషల్ మీడియాలోనూ ఉచిత ప్రమోషన్
ఇప్పుడే సంప్రదించండి: 9246033999, 7579339999 9246033999 కాకినాడ కార్యాలయం



### విడాకులు.. షాకింగ్ కామెంట్స్ చేసిన స్టార్

# హీరోయిన్ కాజల్ అగర్వాల్

టాలీవుడ్ చందమామ కాజల్ అగర్వాల్. తెలుగులో ఒకప్పుడు తోపు హీరోయిన్ గా రాణించింది కాజల్ అగర్వాల్. తెలుగులోనే కాదు తమిళ్ ల్లోనూ సినిమాలు చేసింది ఈ అమ్మడు. ఇక పెళ్లి తర్వాత ఈ అమ్మడు సెకండ్ ఇనింగ్స్ మొదలు పెట్టింది. టాలీవుడ్ హీరోయిన్ కాజల్ అగర్వాల్ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. డిజిటల్ యుగంలో స్మార్ట్‌ఫోన్, సోషల్ మీడియా మన రోజువారీ జీవితంలో భాగాంగా మారిపోయాయి. అయితే టెక్నాలజీ ఎంత దగ్గర చేస్తుందో.. అంతే దూరం కూడా చేస్తోందనే చర్చ ఎక్కువగా వినిపిస్తోంది. ముఖ్యంగా భార్యాభర్తలు, ప్రేమికులు, కుటుంబ సభ్యుల మధ్య విషయాలకు కూడా సోషల్ మీడియా అడ్డంగా మారిందని చాలా మంది వాపోతున్నారు. ఇదే అంశంపై నటి కాజల్ అగర్వాల్ చేసిన కామెంట్స్ ఇప్పుడు ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. తాజాగా కాజల్ అగర్వాల్ మాట్లాడుతూ.. ప్రస్తుత కాలంలో చాలామంది జంటలు ఒకరితో ఒకరు మాట్లాడుకోవడానికి కూడా తగినంత సమయం కేటాయించడం లేదని ఆమె అన్నారు. ఒకే చోట కూర్చున్నప్పటికీ ఫోన్లలో సోషల్ మీడియా స్క్రోలింగ్ చేయడం, మెసేజ్‌లు చూడటం, ఇతర డిజిటల్ కంటెంట్‌లో మునిగిపోవడం వల్ల నిజమైన మాటలు తగ్గిపోతోందని కాజల్ అగర్వాల్ పేర్కొంది. అలాగే ఇటీవల విడాకులు పెరిగిపోవడం పై కాజల్ అగర్వాల్ మాట్లాడుతూ డిన్నర్‌కు కలిసి వెళ్లిన సమయంలో కూడా ఫోన్‌ను పక్కన పెట్టకుండా స్క్రీన్‌పైనే దృష్టి పెట్టడం వల్ల పార్ట్నర్స్ మధ్య ఉండాల్సిన అనుబంధం, పరస్పర అవగాహన దెబ్బతినే అవకాశం ఉందని కాజల్ అన్నారు. ఈ సందర్భంగా కాజల్ తన వ్యక్తిగత జీవితానికి సంబంధించిన కొన్ని విషయాలను కూడా పంచుకున్నారు. తన భర్త గౌతమ్ కిచ్లూతో కలిసి ప్రతి వారం కొంత సమయాన్ని ప్రత్యేకంగా కేటాయించడానికి ప్రయత్నిస్తానని కాజల్ తెలిపింది. ప్రత్యేకంగా డిన్నర్‌కి వెళ్లినప్పుడు ఫోన్లను పక్కన పెట్టి.. ఒకరితో ఒకరు మాట్లాడుకోవడం, తమ రోజువారీ విషయాలను పంచుకోవడం, పరస్పరం వినడం వంటి వాటికి ప్రాధాన్యత ఇస్తామని చెప్పుకొచ్చింది. ఎంత బిజీ షెడ్యూల్ ఉన్నా దంపతులు ఒకరి కోసం మరొకరు సమయం కేటాయించుకోవడం ముఖ్యమని కాజల్ చెప్పుకొచ్చింది. ప్రస్తుత జీవనశైలిలో టెక్నాలజీని పూర్తిగా దూరం పెట్టడం సాధ్యం కాకపోయినా.. వ్యక్తిగత సంబంధాల విషయంలో దానికి ఒక పరిమితి ఉండాలని కాజల్ చెప్పుకొచ్చింది. పార్ట్నర్ తో మాట్లాడేటప్పుడు ఫోన్‌ను పక్కన పెట్టడం, కలిసి భోజనం చేసే సమయంలో సోషల్ మీడియాకు దూరంగా ఉండటం, వారానికి కొంత సమయాన్ని కేవలం కుటుంబం లేదా పార్ట్నర్ కోసం కేటాయించడం వంటి చిన్న మార్పులు సంబంధాలను మరింత బలంగా చేస్తాయని కాజల్ చెప్పుకొచ్చింది.

# ఆస్కార్ బరిలో గోంధల్..

### బడా సినిమాలను కూడా వెనక్కి నెట్టింది..



2027 ఆస్కార్‌ల కోసం అంతర్జాతీయ ఫీచర్ ఫిల్మ్ సమర్పణలకు సెప్టెంబర్ 30, 2026 వరకు గడువు ఉంది. షార్ట్‌లిస్ట్ డిసెంబర్ 15, 2026న, తుది నామినేషన్లు జనవరి 21, 2027న ప్రకటించనున్నాయి. 99వ అకాడమీ అవార్డుల వేడుక 2027 మార్చి 14న హాలీవుడ్‌లోని డాల్బీ థియేటర్‌లో జరగనుంది. 99వ అకాడమీ అవార్డ్స్‌కు భారత్ తరఫున అధికారిక ఎంట్రీ ఖరారైంది. మరాఠీ భాషలో తెరకెక్కిన థ్రిల్లర్ మూవీ గోంధల్ ప్రతిష్టాత్మక బెస్ట్ ఇంటర్నేషనల్ ఫీచర్ ఫిల్మ్ విభాగంలో ఇండియా తరఫున పోటీ చేయనుంది. ఫిల్మ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా సెప్టెంబర్ 18న ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించింది. మొత్తం 33 భారతీయ చిత్రాలను పరిశీలించిన జ్యూరీ.. చివరకు గోంధల్ ను ఎంపిక చేసింది. ఆస్కార్ 2027 కోసం భారత్ నుంచి అధికారిక ఎంట్రీని ఎంపిక చేసేందుకు వివిధ భారతీయ భాషలకు చెందిన 33 చిత్రాలు పోటీలో నిలిచాయి. వీటిలో హిందీ సినిమాలు 14 ఉండగా.. మరాఠీ, తెలుగు, గుజరాతీ భాషల నుంచి నాలుగు చొప్పున చిత్రాలు ఉన్నాయి. తమిళం నుంచి మూడు సినిమాలు, ఇతర భాషలకు చెందిన చిత్రాలు కూడా పరిశీలనకు వచ్చాయి. ఈ చిత్రాలను ఫిల్మ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఏర్పాటు చేసిన ప్రత్యేక జ్యూరీ పరిశీలించింది. చివరకు దర్శకుడు సంతోష్ దవాఖర్ తెరకెక్కించిన గోంధల్ ను అధికారిక ఎంట్రీగా ప్రకటించింది. మహారాష్ట్రలోని సంప్రదాయ గోంధల్ ఆచారం, జానపద కళా సంప్రదాయం నేపథ్యంలో ఈ సినిమా కథ సాగుతుంది. ఒక రాత్రి జరిగే పరిణామాల చుట్టూ కథనం తిరుగుతూ.. ప్రేమ, వివాహం, కోరిక, నమ్మకం, మోసం, సంప్రదాయం వంటి అంశాలను థ్రిల్లర్ శైలిలో చూపిస్తుంది. సుమన్ అనే మహిళ తన వైవాహిక జీవితంలో ఎదుర్కొనే పరిస్థితులు, ఆమెకు సంబంధించిన సంబంధాల చుట్టూ కథలో ఉత్కంఠభరితమైన పరిణామాలు చోటుచేసుకుంటాయి.

దీంతో సాధారణ కుటుంబ కథగా మొదలయ్యే సినిమా క్రమంగా థ్రిల్లర్‌గా మారుతుంది. గోంధల్ దర్శకుడు సంతోష్ దవాఖర్కు అంతర్జాతీయ స్థాయిలోనూ గుర్తింపు లభించింది. 2025లో జరిగిన 56వ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ ఇండియాలో ఆయనకు సిల్వర్ పీకాక్ బెస్ట్ డైరెక్టర్ అవార్డు లభించింది. అలాగే 2026 పుణే ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌లోనూ ఈ సినిమాకు అవార్డులు దక్కాయి. సినిమాలో కిశోర్ కదమ్, ఇషితా దేశ్‌ముఖ్, నిషాద్ భోయిర్, యోగేశ్ సోహోనీ తదితరులు నటించారు. ప్రముఖ సంగీత దర్శకుడు ఇళయరాజా ఈ చిత్రానికి సంగీతం అందించారు. 'గోంధల్' 2025 నవంబర్‌లో థియేటర్లలో విడుదలైంది. గోంధల్ ఎంపికతో ఆస్కార్‌లో భారత్ తరఫున అధికారికంగా ప్రాతినిధ్యం వహించే అవకాశం పొందిన మరాఠీ సినిమా సంఖ్య నాలుగుకు చేరింది. గతంలో 'శ్వాస్' , 'హరిశ్చంద్రాచి ఫ్యాక్టరీ' , 'కోర్ట్' సినిమాలు భారత్ తరఫున ఆస్కార్ బరిలో నిలిచాయి.

# భారత్ - జపాన్ ఏకైక టీ20కి టైఫూన్ ముప్పు?




భారత క్రికెటర్లు జపాన్‌తో ఏకైక టీ20 మ్యాచ్ ఆడేందుకు సిద్ధమవుతున్నారు. భారత్ - జపాన్ 75 ఏళ్ల స్నేహానికి గుర్తుగా ఈ మ్యాచ్‌ను నిర్వహిస్తోన్న సంగతి తెలిసిందే. ఈ మ్యాచ్‌కు వేదిక సానో క్రికెట్ స్టేడియం. అయితే, ప్రస్తుతం అక్కడి వాతావరణం ఆందోళన కలిగిస్తోంది. టైఫూన్ డుజాన్ ప్రభావంతో భారీ వర్షాలు పడతాయని అక్కడి వాతావరణ శాఖ చెబుతోంది. దీంతో చరిత్రాత్మకమైన మ్యాచ్‌కు అంతరాయం ఏర్పడుతుందా? అనే అనుమానాలు మొదలయ్యాయి. భారత కాలమానం ప్రకారం మంగళవారం ఉదయం 9.30గంటలకు మ్యాచ్ ప్రారంభం కానుంది. వాతావరణ శాఖ నివేదిక ప్రకారం సానో స్టేడియం ఉన్న కాంటో ప్రాంతంలో ఇప్పటికే వర్షాలు కురుస్తున్నాయి. అయితే, మ్యాచ్ నాటికి పరిస్థితులు కాస్త మెరుగవుతాయని స్థానిక అధికారులు భావిస్తున్నారు.

**ఆసియా క్రీడలకూ..**

జపాన్ వేదికగా ఆసియా క్రీడలు జరుగుతున్నాయి. ఈ పోటీలను వర్షాలు ఇబ్బంది పెడుతున్నాయి. ఇప్పటికే ఈక్వెస్ట్రియన్ ఈవెంట్ కూడా మంగళవారానికి వాయిదా పడింది. ఇండోర్‌లో ఆడేవాటికి సమస్య లేకపోయినా.. ఔట్ డోర్ క్రీడలకు మాత్రం వర్షం అడ్డంకిగా మారుతోంది.

### మహిళల ఆంధ్రాప్రిమియర్ లీగ్..

# ఒక్క పరుగు తేడాతో గోదావరి విజయం



మహిళల ఆంధ్రా ప్రిమియర్ లీగ్‌లో ఉత్కంఠభరితంగా సాగిన పోరులో గోదావరి గోల్డెన్ ఈగల్స్ జట్టు ఒక్క పరుగు తేడాతో విజయం సాధించింది. అమరావతి ఈ ఛాంపియన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో గోదావరి తొలుత బ్యాటింగ్ చేసింది. నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 144 పరుగులు చేసింది. అనంతరం లక్ష్య ఛేదనలో అమరావతి 143 పరుగులకు ఆలౌటైంది. దేవిక (63) పోరాటం వృథా అయింది. తొలుత బ్యాటింగ్ చేసిన గోదావరి జట్టు కూడా తడబాటుకు గురైంది. ఓపెనర్లు ఉద్విత (0), విన్నీ సుజెన్ (11)ను అమరావతి బౌలర్లు త్వరగా పెవిలియన్‌కు చేర్చారు. పిచ్ నుంచి బౌలర్లకు సహకారం లభించడంతో గోదావరి బ్యాటర్లు నెమ్మదింగా ఆడారు. పుష్పిత గౌడ (54), పెరీరా (37) గోదావరి ఇన్నింగ్స్‌ను నిలబెట్టారు. ఆఖర్లో మహాలక్ష్మి (20లి), వడ్డే అక్షయ (16లి) బ్యాట్‌ను ఝుళిపించడంతో గోదావరి స్కోరు 140 పరుగులు దాటింది. అమరావతి బౌలర్లు పూజిత 2.. లక్ష్మి, తరిణి చెరో వికెట్ తీశారు.

### చెన్నై సూపర్ కింగ్స్‌కు

# హెడ్ కోచ్‌గా జహీర్ ఖాన్




ఐపీఎల్ ఫ్రాంచైజీ చెన్నై సూపర్ కింగ్స్‌కు కొత్త కోచ్ వచ్చాడు. సుదీర్ఘంగా సేవలు అందించిన స్టీఫెన్ ఫ్లెమింగ్ స్థానంలో టీమ్‌ఇండియా మాజీ పేసర్ జహీర్ ఖాన్ ప్రధాన కోచ్‌గా నియమితులయ్యారు. పూర్వం లఖ్‌నవూ సూపర్ జెయింట్స్‌కు మెంటార్ గానూ వ్యవహరించాడు. అంతకు మందు ముంబయి ఇండియన్స్ జట్టుతో కూడా పనిచేశాడు.

**ధోని షరతుకు లోబడే..**

కొత్త ప్రధాన కోచ్ కోసం సీఎస్‌కే అన్వేషిస్తున్నప్పుడు.. ధోని కొన్ని షరతులు పెట్టినట్లు వార్తలు వచ్చాయి. గతంలో మాదిరిగా కాకుండా ఈసారి భారత్ నుంచే కోచింగ్ బృందం ఉండాలని చెప్పాడట. దీంతో చాలా మంది హేమంగ్ బదానీని సూచించారు. కానీ, అనూహ్యంగా జహీర్ ఖాన్‌ను సీఎస్‌కే ప్రకటించింది.

### ఆసియా క్రీడలు 2026..

# త్రుటిలో నటుడు మాధవన్ కుమారుడి టీమ్ ఓటమి



ప్రముఖ నటుడు ఆర్.మాధవన్ కుమారుడు వేదాంత్ మాధవన్ స్విమ్మింగ్ పోటీల్లో అదరగొడుతున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం జరుగుతున్న ఆసియా క్రీడల్లో వేదాంత్, అతడి బృందం త్రుటిలో ఫైనల్స్‌కు చేరుకునే అవకాశం చేజార్చుకుంది. 4×200 మీటర్ల ఫ్రీస్టైల్ రిలే అర్హత రౌండ్‌లో 9వ స్థానంతో సరిపెట్టుకుంది. 7:24.32 నిమిషాల సమయంలో రేసును ముగించింది. కేవలం 0.2 సెకన్ల స్వల్ప తేడాతో ఫైనల్ అర్హతను చేజార్చుకుంది. దీనిపై ఇన్‌స్టాలో వేదాంత్ పోస్ట్ చేశారు. ఆ పోస్ట్‌ను మాధవన్ ఇన్‌స్టా స్టోరీస్‌లో రీషేర్ చేస్తూ కృతజ్ఞతలు (ఫోల్డెడ్ హ్యాండ్స్) ఎమోజీ పెట్టారు. వేదాంత్ మరో రెండు పోటీల్లో సెప్టెంబరు 23న 200 మీటర్ల ఫ్రీస్టైల్.. సెప్టెంబరు 25న 200 మీటర్ల బ్యాక్‌స్ట్రోక్ ఈవెంట్స్ పాల్గొననున్నాడు. వేదాంత్ ఫ్రీస్టైల్ స్విమ్మర్‌గా అంతర్జాతీయ స్థాయిలో ఇప్పటికే ఎన్నో పతకాలు సాధించారు. మలేషియన్ ఓపెన్‌లో ఐదు స్వర్ణాలు, డానిష్ ఓపెన్‌లో ఒక స్వర్ణం, ఒక రజతం గెలుపొందారు. లాత్వియన్, థాయ్‌లాండ్ ఓపెన్ టోర్నీల్లో కాంస్య పతకాలు సొంతం చేసుకున్నారు. కామన్వెల్త్ యూత్ గేమ్స్‌లో ఐదో స్థానంలో నిలిచారు.

విశ్వం వాయిస్
తెలుగు దినపత్రికలో
వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు...
భక్తి వాయిస్
బిజినెస్ వాయిస్
సినీ వాయిస్
క్రైం వాయిస్
హెల్త్ వాయిస్
కిసాన్ వాయిస్
తీర్పు వాయిస్
సక్సెస్ వాయిస్
వనిత వాయిస్
కిడ్స్ వాయిస్
తీర్పు వాయిస్

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603(146158), viswamvoice@gmail.com